మార్చి - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక




తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

## ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.)



కృష్ణా - గుంటూరు జిల్లాల
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

## కె.యస్.లక్ష్మణరావు



ఉత్తరాంధ్ర జిల్లాల
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

## పాకలపాటి రఘువర్మ










ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికులు
వివిధ ప్రజాసంఘాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బలపరుస్తున్న ఉద్యమ
నాయకులకు 1వ ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీలుగా ఎన్నుకుందాం

పోలింగ్ తేది
2019
మార్చి 22

INTERNATIONAL WOMEN'S DAY 2019
#BalanceforBetter

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు


ఐ.ఆర్.గురించి ముఖ్యమంత్రితో జెఏసి


పి.ఆర్.సి. కమీషన్‌తో యుటియఫ్ చర్చలు



సేవ్ ఎడ్యుకేషన్ - సేవ్ నేషన్ ర్యాలీ - ఢిల్లీలో


సి.పి.ఎస్.పై కమిటీ చైర్మన్ టక్కర్‌తో జెఏసి చర్చలు


విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యానాథ్‌దాస్‌తో ఫ్యాప్టో చర్చలు


ఇ-సర్వీస్ రిజిష్టర్‌పై సమావేశం

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్స్


కాకినాడలో ఐ.వెంకటేశ్వరరావు


గుంటూరులో కె.యస్.లక్ష్మణరావు


శ్రీకాకుళంలో పి.రఘువర్మ



ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మార్చి - 2019

సంపుటి-45 సంచిక : 03



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు
షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు
కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు
యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| ఒకప్రయోగం-ఒక ప్రత్యామ్నాయం | - 05 |
| అమరజీవి ఏవిఎస్ | - 07 |
| పిల్లల పాఠ్యాంశాలు ఎలా ఉండాలి? | - 09 |
| కె.యస్.లక్ష్మణరావు నామినేషన్ | - 11 |
| ఇళ్ళ వెంకటేశ్వరరావు నామినేషన్ | - 12 |
| పి.రఘువర్మ నామినేషన్ | - 14 |
| భౌతిక శాస్త్రవేత్తే కాదు "భౌతికవాద".... | - 15 |
| సమవృద్ధితోనే మనుగడ | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఉద్యమవార్తలు | |
| సదస్సులు - సమావేశాలు | - 20 |
| ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం | - 24 |
| నిరసనలు - ధర్నాలు | - 28 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 30 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ` 1250-00 |
| 5 సం॥ చందా | : | ` 650-00 |
| సం॥ చందా | : | ` 150-00 |
| విడిప్రతి | : | ` 15-00 |

**Union Bank online**
A/c No.**34640201002502**7
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : **www.aputf.org.**
E-mail : **ikyopadhyaya1975@gmail.com**


# మహిళా చైతన్యమే సమాజ చైతన్యానికి ప్రతీక

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో మహిళలు పురోగమిస్తున్నారు. రాజకీయ సామాజిక, ఆర్థిక తదితర రంగాలలో ప్రతిభను కనపరుస్తున్నారు. అయినప్పటికీ లింగ వివక్ష, అత్యాచారాలు, భ్రూణహత్యలు, పని ప్రదేశాలలో వేధింపులు ఆగటంలేదు. వినిమయ సంస్కృతిలో స్త్రీ వ్యాపారవస్తువుగా మార్చబడింది. ఉదారవాద ఆర్థిక విధానాలు, మతతత్వ ధోరణులు మహిళా సమస్యలను మరింత పెంచిపోషిస్తున్నాయి. ఆలయాలపై ప్రవేశంలో మహిళ పట్ల ఉన్న వివక్షతను సర్వోన్నత న్యాయస్థానం తప్పు పట్టినా కేంద్రంలో ఉన్న మత ఛాందసవాదుల కరుకుదనం ఏ మాత్రం తగ్గలేదు. త్రిపుల్ తలాక్ చట్టంలోని లోపభూయిష్టతను సామాజిక వేత్తలు ఎత్తిచూపినా పాలకుల వైఖరిలో మార్పులేదు. అసిఫా ఘటననుండి అనేక ఘటనలలో పాలకపక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధులే నేరస్తులవైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగించే అంశం. భేటీపడావో, భేటీ బచావోలు నినాదాలే పరిమితమయ్యాయి.


మన రాష్ట్రంలో మహిళల పరిస్థితి భిన్నంగా ఏమిలేదు. మహిళలను ఓటు బ్యాంక్‌కుగా మాత్రమే పరిగణించడం జరుగుతోంది. మహిళా ఓటర్లకు తాయిలాలు పంచి పెట్టి ఓట్లు దండుకోవాలనే కుటిల రాజకీయ ఎత్తుగడలే కనిపిస్తున్నాయి. కాల్‌మనీలాంటి అనేక దుర్మార్గాలు బయటకు వచ్చినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు కనిపించడంలేదు. మహిళా ఉద్యోగులపై ప్రజాప్రతినిధులు దాడిచేయడం లాంటి సంఘటనలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయి.

ఇటీవల విద్యారంగంలో ముఖ్యంగా పాఠశాల విద్యారంగంలో మహిళల సంఖ్య గణనీయంగానే వుంది. సమస్యలు కూడా గణనీయంగానే ఉన్నాయి. సరియైన మరుగు దొడ్లు లేవు; ప్రత్యేక గదులులేవు, త్రాగునీటి కొరత వెంటాడుతోంది. శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేయాలని పోరాడే స్థితిలో మహిళలు నెట్టబడుతున్నారు.

మహిళలను చైతన్యపరిచి ఉద్యమాలలో సమీకరించడం, మహిళా నాయకత్వాన్ని అభివృద్ధిపరచడంకోసం యుటియఫ్ కృషి చేస్తోంది. అందుకోసం మహిళా విభాగం ఈ మధ్యకాలంలో పలు కార్యక్రమాలు నిర్వహించింది. అయినప్పటికీ ఆందోళనా పోరాట కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యం వారి సంఖ్యకనుగుణంగా ఉండటం లేదు.

మహిళలు అధిక సంఖ్యలో పోరాటాలకు కదిలివస్తే సమస్యలపై పాలకుల ఆలోచనా విధానం సానుకూలంగా మారుతుంది. ఉదాహరణకు వెబ్ కౌన్సిలింగ్ రద్దుకోసం మహిళా ఉపాధ్యాయినులు అధిక సంఖ్యలో కదలటం వలనే ఆ సమస్య పరిష్కరించ బడింది. సిపిఎస్ ఛలో అసెంబ్లీ కార్యక్రమాలలో మహిళల సంఖ్య గణనీయంగా ఉండటంవలనే ప్రభుత్వం కొంతమేరకు ఆలోచనలో పడింది. అయినప్పటికీ అప్పుడప్పుడు కాకుండా అన్ని ఉద్యమాలలో మహిళా భాగస్వామ్యం పెరగాల్సిన అవసరముంది.

పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు, బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులు, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటం, ఆత్మగౌరవం, ఆర్థిక, సామాజిక స్వేచ్ఛ, సమానత్వం కాపాడుకోవటం, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోవడం, అంతిమంగా కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటానికి మహిళలు సిద్ధపడాలి. పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొనుటమే కాకుండా నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలి. మహిళల చైతన్యమే సమాజ చైతన్యానికి ప్రతీక అవుతుందని గుర్తెరగాలి.



# జాతీయం అంతర్జాతీయం

## నగదు బదిలీలు

ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లలో నగదు బదిలీ స్కీములు ప్రకటించాయి. కార్పొరేట్ కంపెనీలు ఎరువులు, పురుగు మందుల ధరలను ఒకవైపున అమాంతంగా పెంచేస్తుంటే, మరోవైపున మిల్లర్లు పండిన పంట ధరను తగ్గిస్తూ దోచుకొంటుంటే ప్రభుత్వం ఏం చేయాలి? కార్పొరేటర్లు, మిల్లర్లను నియంత్రించాలి. వారి దోపిడిని నిరోధించాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి. ఇవేవీ చేయకపోగా రైతును ఆదుకుంటామని కేంద్రం 6000 రూపాయలు నగదు బదిలీ ప్రకటించింది. అంటే ఐదు మంది ఉండే ఒక రైతు కుటుంబానికి ఒక్కొక్కరికి రోజుకు 3 రూపాయలు ఇస్తుందన్నమాట. అవును! మూడు రూపాయలే! ఇది రైతు బాగు కోసమా, ముందున్న ఎన్నికల్లో తమ బాగు కోసమా? నిరంతరం రైతు మూలుగులు పీల్చే కార్పొరేట్ దోపిడీ శక్తులను నిలవరించడం చేయక ఈ లాలిపాప్ స్కీములు చస్తున్న రైతును ఏ మేరకు కాపాడగలవు. NSSO డేటా బయటకు పొక్కింది. అందులో గత 45 ఏళ్లలో ఇంత ఎక్కువ స్థాయిలో నిరుద్యోగం లేదని తేలింది. మరి ఉద్యోగ కల్పన గాలికొదిలేసి ఆంధ్ర ప్రభుత్వం నెలకు 1500 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానంటోంది.

నిజంగా ఈ ప్రభుత్వాలను నడిపేవాడు పేదల అభ్యున్నతికి పాటుపడాలి అనుకుంటే ఎందుకు ఉద్యోగావకాశాలు పెంచరు? ఎందుకు దినసరి వేతనం పెంచరు? ఎందుకు సంక్షేమ పథకాలు అమలు పర్చరు? ఎందుకు ఉద్యోగ భద్రత కల్పించరు? ఎందుకు ప్రాథమిక సేవల నాణ్యత పెంచరు? ఎందుకు విద్యా వైద్య రంగాల్ని నిర్వీర్యం చేస్తున్నారు? ఎందుకు కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చుతున్నారు? ఎందుకు కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలను ప్రభుత్వ రంగంలోకి చొప్పిస్తున్నారు? ఇటువంటి ప్రశ్నలు ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఈ స్కీముల స్వభావాన్ని తెలియజేస్తాయి. మరొక ఆందోళన చెందాల్సిన అంశం ఏమంటే ప్రాథమిక సేవలపట్ల రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వ బాధ్యతను తగ్గించే ప్రమాదం ఈ నగదు బదిలీల వల్ల ఉంది.

## భారతీయ డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డ్

2008లో smile pinki అనే భారతీయ డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డు వచ్చిన తర్వాత మళ్లీ ఇప్పుడు "period. end of sentence" అనే డాక్యుమెంటరీ కి ఆస్కార్ అవార్డు వచ్చింది. రుతుక్రమ ఇబ్బందులతో డ్రాపవుట్లు అవుతున్న ఆడపిల్లలు, పేదరికంతో నాప్కిన్లు కొనలేని లేదా వాటి పట్ల అవగాహన లేని మహిళలు ఉన్న మన దేశంలో ఈ విషయమై ఎక్కడా చర్చ ఉండదు ఎవరూ పట్టించుకోరు. పీరియడ్. ఎండ్ ఆఫ్ సెంటెన్స్ డాక్యుమెంటరీ ఆస్కార్ గెల్చుకోవడం ద్వారా ఈ విషయమై పెద్ద చర్చ లేవదీసింది. ఉత్తర హాలీవుడ్ ప్రాంతపు టీనేజ్ ఆడపిల్లలు భారత్ లో రుతుక్రమ సమస్యల వల్ల ఆడపిల్లలు డ్రాపవుట్లు అవుతున్నారని విని రూ.3000 సేకరించి napkinలు తయారు చేసే మిషన్ ఇవ్వడం, తర్వాత దాని ప్రచారం కోసం లఘుచిత్రం తీయాలనుకోవడం ఈ డాక్యుమెంటరీకి నేపథ్యం.




సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి


అయితే అంతకుముందే మనదేశంలో కోయంబత్తూరుకు చెందిన సామాజిక పారిశ్రామికవేత్త అరుణాచలం మురుగన్ (56) ఈ విషయమై అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. ఏడు సంవత్సరాల పరిశోధన తర్వాత 2004 నుండి గ్రామీణ ప్రాంతాల్లో napkin మిషన్లు ఏర్పాటు చేసి తక్కువ ధరలకే ప్యాడ్లు అందిస్తున్నారు. భారత్ లో ఇప్పటికే 5300 మిషన్లు ఏర్పాటు చేశారు. మహిళా సమస్యపై ఈయన కృషి అక్షయ్ కుమార్ హీరోగా "ప్యాడ్ మాన్" సినిమాగా ఇటీవల వచ్చింది కూడా. "పీరియడ్" డాక్యుమెంటరీకి ఆస్కార్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అరుణాచలం" రుతుక్రమ శుభ్రత పట్ల భారత్, కెన్యా, ఉగాండా, బంగ్లాదేశ్ వంటి దేశాలతో పాటు ప్రపంచ వ్యాప్తచర్చకు దారి తీస్తుందని" తెలిపారు.

## అమెరికాలో విస్తరిస్తున్న టీచర్ల సమ్మెలు

మెరుగైన పని పరిస్థితులు, జీతాలు కోరుతూ ప్రభుత్వం చేపట్టే పొదుపు చర్యలకు వ్యతిరేకంగా అమెరికా అంతటా టీచర్లు సమ్మెలు చేస్తున్నారు. టీచర్ల సమ్మెలు రాష్ట్రం నుంచి రాష్ట్రానికి రాజుకుంటున్నాయి. ఒక్లామా, వర్జీనియా, ఆరిజోనా, లాస్ ఏంజెల్స్‌లో టీచర్ల సమ్మెలు జరిగి విజయాలు సాధించిన తర్వాత ఆక్లాండ్, కాలిఫోర్నియాలో టీచర్లు సమ్మెకు సిద్ధపడుతున్నారు. తాజాగా కొలరాడో లోని డెన్వర్ లో ఫిబ్రవరి 11 నుండి DCTA (Denver classroom teachers association) ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. స్కూల్ డిస్ట్రిక్ట్ కు DCTA కు 15 నెలలుగా జరిగిన చర్చల్లో ఫలితాలు రానందున సమ్మె అనివార్యమైంది. గత 25 ఏళ్లలో డెన్వర్ లో సమ్మె జరగడం ఇదే ప్రథమం. ఈ సమ్మెకు విద్యార్థుల మద్దతు విశేషంగా లభించింది. 3 రోజుల సమ్మె అనంతరం 11 శాతం జీతం పెరుగుదలకు, ఇతర సమస్యల పరిష్కారానికి అంగీకరించడం తో సమ్మె విరమించారు. దశాబ్ద కాలంగా అమెరికాలో ప్రభుత్వ కేటాయింపులు తగ్గిపోవడానికి, నిజవేతనాలు పడిపోవడానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయి.

## ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్

# ఒక ప్రయోగం, ఒక ప్రత్యామ్నాయం



**వి.బాలసుబ్రహ్మణ్యం**
**పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్**

**శా**సనమండలిని 2007లో పునరుద్ధరించినప్పుడు "మేము నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తాం. దూషణ భూషణాలకు లోబడం. పాలించేవారు ఎవరు ఏవైపు ఉన్నా తటస్తంగా మధ్యలోనే నిలబడి వుంటాం' అని పిడిఎఫ్ ఎమ్మెల్సీలం మేము సభలో ప్రకటించాం. అలా చెప్పగల ఆత్మవిశ్వాసం నిజాయితీ ఆ రెండూ మాకప్పటికీ ఇప్పటికీ అలాగే వున్నై. 12 యేండ్లు గడిచాయి. చుక్కా రామయ్యలాంటి విద్యావేత్త, ప్రొ॥ నాగేశ్వర్ లాంటి సామాజిక విశ్లేషక మేధావి, దాచూరి రామిరెడ్డి లాంటి త్యాగధనుడూ, ఆర్‌యస్‌ఆర్ లాంటి సమాజ సేవకుడూ, మాలాంటి ఉద్యమ కార్యకర్తలం పదకొండుమందిమి ఈ రంగంలోకి వచ్చాం. ఇద్దరు జీవితం నుంచి నిష్క్రమించారు. ఇద్దరు రాష్ట్రాంతరంలో మిగిలిపోయారు. ముగ్గురిప్పుడు పదవుల్లో లేరు. నల్గురం కొనసాగుతున్నాం. సభలో వున్నప్పుడు లేనప్పుడు సామాజికోద్యమాలతో పెనవేసుకొనేవున్నాం. చివరి శ్వాసదాకా అలానే వుంటాం.

**ఎలా గెలిచాము? :**

"మీలాంటి వాళ్ళు ఎలా గెలిచారు? మీరు ఇందులో ఎలా ఇమడ గల్గుతున్నారు? మీరు గెలిచి ఏం సాధించారు?" ఇలాంటి ప్రశ్నలు చాలామంది తరచూ వేస్తుంటారు. మామీద ఎంతో అభిమానంతోనే ఇలా వేస్తుంటారు.

మొదటి ప్రశ్న దగ్గరికొస్తే ప్రస్తుత రాజకీయాలనీ, ఎన్నికల తీరునీ ఏవగించుకొని ప్రత్యామ్నాయాలకోసం వెతుకుతున్న మధ్యతరగతి విద్యావంతుల వల్లనే మేము గెలిచాం. మనం చట్టసభల్నించీ, అందులోని సభ్యులనుంచీ చాలాచాలా ఆశిస్తుంటాం. ప్రభుత్వాలు ఇలా ఎందుకు చెయ్యవు, అలా ఎందుకు చెయ్యవు అని తర్కించుకొంటుంటాం. కానీ రాజకీయాల్ని, ఎన్నికల్ని జూదంగా మార్చేసిన నయా కుబేరులు సర్వం తమ చుట్టూ తిప్పేసుకొన్నప్పుడు, రెండు మూడు శిబిరాలుగా వారిలో వారు మారి మనల్ని వాళ్ళ వెనకాల మోహరింపజేసినప్పుడు, మనం ఈ మాయాజలంలో చిక్కుకున్నప్పుడు వీళ్ళలో ఎవరో ఒకరు గెలుస్తారు. వీళ్ళ వల్ల ఏంజరుగుతుంది? మళ్ళీ మన నిర్వేదం మాత్రమే మనకు మిగులుతుంది.

దీన్నుంచి బయటపడి ప్రత్యామ్నాయాల్ని వెతకాలన్న తీవ్రమైన ఆకాంక్ష కూడా ప్రజల్లో వుంది. విద్యావంతుల్లో, పట్టణ వాసుల్లో మరీవుంది. అలా వుండబట్టే ఢిల్లీలో 'ఆమ్ ఆద్మీ' గెలిచింది. ఈ స్పృహ మరింత కిందికి విస్తరించిన చోట వామపక్షాలు గెలుస్తున్నాయి. పట్టభద్రులు ఉపాధ్యాయులు కనీసం సగానికి సగంమంది ఇలాంటి చైతన్యంతో అర్థం చేసుకోగలిగారు గాబట్టే మేము గెలిచాము. ఇలా వీరిని సమీకరించే సంస్థలూ, సంఘాలూ ఆంధ్రప్రదేశ్‌లో ఏ రాష్ట్రంలోనూ లేనంత బలంగా వున్నై గాబట్టే (ప్రత్యేకించి ఉపాధ్యాయ సంఘాలు) మేము గెలిచాము. కాకుంటే వారు కోరుకొన్న ప్రత్యామ్నాయానికి మేము ప్రతినిధులమని ఒక మేరకు ఒప్పించగలిగాము. మాకు ఉద్యమాల అండ, మంచి మనుషుల తోడూ తప్ప సంపదల్లేవు. కుల బలాల్లేవు. పాలక రాజకీయ పార్టీల ప్రాపకాలూలేవు. అందుకే చాలామంది పెద్దలు సాధారణ ఎన్నికలు కూడా మీ ఎన్నికల్లానే వుంటే ఎంత బావుండో అంటుంటారు. కానీ ఈ ప్రత్యామ్నాయ రాజకీయ స్పృహ ఎంత వుంటే అంతగా వీటినైనా నిలబెట్టుకోగలం. దీన్ని పోగొట్టుకొంటే, నిటారుగా నిలబడలేకపోతే వీటినీ ధన ప్రాబల్య రాజకీయాలకు అప్పజెపుతాము. అలా జరిగిన సందర్భాలూ తక్కువేమీ కాదు.

నిజానికి మన రాష్ట్రంలో తప్ప ఎక్కడా ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయ సంఘాలు పాల్గొనే సంప్రదాయం లేదు. బీహార్ దీనికి కొంచెం మినహాయింపు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనమండలిలోనే మన ఉద్యమ ఎమ్మెల్సీలున్నారు. సాధారణ ప్రాథమిక ఉపాధ్యాయులు దేశంలో ఎక్కడా లేనట్టు మన రాష్ట్రంలో శాసనమండలి సభ్యులయ్యారు. 2007 నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా కూడా మనం గెలవడం మొదలైంది. ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పెరగడం, వీరిలో దాదాపు అందరూ పట్టభద్రులు కావడం దీనికొక కారణమైతే వివిధ ఉద్యోగ కార్మిక సంఘాలు కూడా వీరితోకలిసి ఉమ్మడిగా పోరాడ్డం మరో కారణం. ఈ క్రమంలో ఉపాధ్యాయులు సామాన్య జనాన్ని కూడా ఒప్పించుకో వల్సివచ్చింది. దీంతో ప్రత్యక్ష రాజకీయాల్ని ప్రతిఘటించాల్సి వచ్చింది. మెళకువనూ, ఎదురీతనూ, రాజకీయ స్పృహను చరిత్రలో ఎక్కడా లేనట్టు ఉపాధ్యాయ ఉద్యమం నేర్చుకొంది. కార్యకర్తలు రాజకీయంగా రాటుతేలడం మొదలైంది. దీని ఫలితమే సగానికి సగం పట్టభద్రుల స్థానాలు కూడా వామపక్ష మేధావులకు, సామాజిక సేవకులకూ, ఉద్యమ నాయకులకు దక్కడం. శాసనమండలి పెద్దల సభ. సాధారణ ఎన్నికల్లో మేధావులకు గెలిచే అవకాశం వుండదని ఈ సభను రాజ్యాంగం సృష్టించింది. గవర్నర్ కోటాను కూడా కల్పించింది. కానీ పాలక పార్టీలు దీన్ని అదే ఘరానా రాజకీయ నాయకుల్ని దొడ్డి దారిన పదవుల్లో కూచోబెట్టడానికి ఉపయో గించుకొని భ్రష్టు పట్టించారు. ఇప్పుడు జాషువాలాంటి కవి ఎమ్మెల్సీగావడం సాధ్యమవు తుందా? కానీ మనం పెద్దల సభకు సరైన నిర్వచనాన్ని కనీసం మనం నిర్ణయాత్మక పాత్రలు గల నియోజకవర్గాల్లోనైనా చూపగలిగాం. భిన్న రాజకీయాల్ని తెరమీదకి సమర్థవంతంగా తేగల్గాం.

ఇది మాటలు చెప్పినంత సులభమేమీ కాదు. దీనికి చాలా ఘర్షణ పడాల్సివుంటుంది. ఇందులో ఒడిదుడుకులూ, ఎత్తు పల్లాలూ వుంటాయి. నయా కుబేరులూ, కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి వచ్చాక అన్ని విలువలు అంతరించిపోతున్నాక ఈ ఘర్షణ చాలా తీవ్రం అవుతోంది. కాని సరిగ్గా మనం పడాల్సింది ఈ ఘర్షణనే. మనమేగాదు సమాజం మొత్తం పడాల్సింది ఈ ఘర్షణనే. మన ఇందులో కొంత సఫలీకృతులయ్యాం దీనికి గర్విద్దాం. దీన్ని కొనసాగిద్దాం.

**ఎలా పనిచేశాము?:**

మేధావులు అసలు ప్రస్తుత రాజకీయాల్లో ఎలా ఇమడ గలరని ఎదురుదాడిచేసే వారూ కొందరు లేకపోలేదు. మా అనుభవం దీనికి భిన్నం. మంచికి ఏ చోటూ లేని వ్యవస్థ అంటూ ఏదీ వుండదు. ఉన్నదాన్ని వాడుకోవాలి. దాన్ని మరింత విస్తరింపజేసుకోవాలి. లేని దానికోసం ఘర్షణ పడాలి. ఉన్న వైరుధ్యాల్ని, వాస్తవికతల్ని ఒప్పుకోవాలి. జారిపోకుండా నిలబడిపోరాడాలి. ఇంతకంటే మార్గం మరొకటి ఏముంటుంది? పాలక రాజకీయాలు ఎంత ప్రబలమైనవో అంత దుర్మార్గమైనవి కూడా. అవి కొత్త రాజకీయాల్ని ఏ మాత్రం ఒప్పుకోవు. లోనికి రానీవు. ఎవరైనా వస్తే వాళ్ళని ఏ 'ఆకర్ష్'తోనే తమలోకి లాగేసుకొంటాయి. పెద్ద మనుషుల్లా మార్చేసి గౌరవిస్తున్నట్లు నటించి మనల్ని డొల్లగా మార్చేస్తాయి. మన బలహీనతల్ని వెతికి మరీ పట్టుకొని ప్రలోభపెడతాయి. వాటికి తట్టుకోగల రోగ నిరోధక శక్తి కూడా మనకుండాలి. ఈ పన్నెండేళ్ళు ఒకరికి పదకొండు మందిమి అలా నిలబడ్డామని ధీమాగా చెప్పగలం. మేమేమీ పార్టీలు మారలేదు. డూడూ బసవన్నలం కాలేదు. గోడమీది పిల్లులమూ కాలేదు. ఏవైపుకూ ఒరిగిపోలేదు. అత్యంత సంయమనంతో వ్యవహరించాం. ఎంతో నిర్మాణాత్మకంగానూ వున్నాం. నిజాయితీకి విషయ పరిజ్ఞానమూ, క్షేత్రానుభవమూ తోడయితే తప్పకుండా ఈ రంగంలో రాణించగలం. గుర్తింపు పొందగలం. మనం మనంగా వుంటూనే పరిసరాల్ని, ప్రభుత్వాల్ని ప్రభావితం చెయ్యగలమనేది మా అనుభవం.

**ఏం సాధించాము?:**

మూడో ప్రశ్న మేం ఏం చేశాం ఏం చెయ్యగలిగామన్నది మొదటిది. శాసనమండలిలో నికరమైన ప్రతిపక్షంగా మేము నిలబడ్డాము. పేరుకు వేర్వేరుగా వున్నా విధానాల దగ్గరికొచ్చేసరికి, సామాన్యుల్ని దగాచేసే దగ్గరికొచ్చేసరికి పాలక వర్గాలన్నీ ఒకే తానులోని పీలికలే. సిపిఎస్‌నే తీసుకోండి. రోజూ బాహాబాహీ తలపడే మన పార్టీలన్నీ మూకుమ్మడిగా కూడబలుక్కొన్నట్టు ఒకటయ్యాయి. విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వత్తాసు, ప్రభుత్వ బడుల మూతల్లో ఎవరు తక్కువ తిన్నారో చెప్పండి? అన్ని కోతులకూ మూతులొకటేనన్న చందం. ప్రజా ఉద్యమాల్ని అణచడంలో, అసమానతల్ని పెంచడంలో, సంపదల్ని పోగేసుకోడం లో ఏ ఒక్కరూ ఏ ఒక్కరికీ తీసిపోరు. చట్ట సభల్లోనూ ఇదే "సామరస్యం" వీరి మధ్య కొన్నిసార్లు లోపాయికారీగా, కొన్నిసార్లు బహిరంగంగా దర్శనమిస్తుంది. దీనికి భిన్నంగా ప్రజల పక్షాన నిలబడ్డం, ఎవరిగొంతు ఎక్కడా వినపడదో వాళ్ళ గొంతు విన్పించడం, ప్రత్యామ్నాయాన్ని నిర్మాణాత్మకంగా చూపగల్గడం నిజమైన ప్రజా ప్రతినిధులు చెయ్యాల్సినపని. దీన్ని అత్యంత సమర్ధవంతంగా మేం చెయ్యగలిగామని నమ్ముతున్నాము.

రెండోది ప్రజా ఉద్యమాలతో పెనవేసుకొని పనిచెయ్యడం. వ్యక్తులు ఎంత మేధావులైనా, యోధులైనా వాళ్ళు వ్యక్తులే. శ్రామికులైనా, ఉద్యోగులైనా, ప్రజా సమూహాలైనా ఎక్కడికక్కడ సంఘటితమైనప్పుడే పరిష్కారాలైనా, ప్రత్యామ్నాయాలైనా సాధ్యమవుతాయి. వీరికి అటు చట్టసభల్లోనూ ఇటు ప్రత్యక్షంగానూ తోడుగా నిలబడ్డం ప్రజా ప్రతినిధుల ప్రథమ కర్తవ్యం. ఈ స్పృహలేని ఒంటరి పోరాటాలు వీరోచితాలు కావచ్చుగానీ విజయవంతం మాత్రం కాలేవు. వాస్తవానికి పిడిఎఫ్ బలమూ, లక్ష్యమూ కూడా ఈ సంఘటనలూ సమైక్య ఉద్యమాలే.

ఇక రాయబారాలూ, సమస్యల పరిష్కార ప్రయత్నాలూ. సిపిఎస్‌నే తీసుకోండి. బయట ఉద్యమాలు ఎంత బలంగా నడిచాయో మండలిలో దీన్ని అంతేబలంగా విన్పించగలిగాం. అలానే రాయబారాలూ నడిపాము. ప్రైవేట్ టీచర్ల గుర్తింపును, భద్రతను ఒక సమస్యగా ముందుకు తెచ్చింది పిడిఎఫ్ మాత్రమే. కాంట్రాక్టు లెక్చరర్ల కోసం చేసిన కృషి వల్ల వీరి స్థితిగతుల రూపురేఖలే మారాయి. ఎమ్మెల్సీల కమిటీల్లో పిడిఎఫ్ చూపిన చొరవ ఎంతో విలువైంది. 1998, 2008 డిఎస్‌సి అభ్యర్థుల సమస్య దీంతోనే ముందుకు వచ్చింది. అక్రమ బదిలీలకు వ్యతిరేకంగా నిలబడింది ఒక్క పిడిఎఫ్ మాత్రమే. ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం, వర్క్‌చార్జ్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకోసం సగానికి సగం శక్తిని వెచ్చించాము. ఇలాంటివి వందల్లో, వ్యక్తిగత సమస్యలైతే వేలల్లో వుంటాయి.

ఇప్పుడు మళ్ళీ ఎన్నికలొచ్చాయి. కొట్టొచ్చినట్టు ప్రస్తుతం కన్పిస్తున్నదేమిటంటే మధ్య తరగతి బుద్ధిజీవులు ఉద్యమాల్లో మందగించడం. వ్యక్తిగత, తాత్కాలిక సమస్యల్ని దాటి చూడలేక పోవడం. రాజకీయ స్పృహ తగ్గడం, ఎవరికి వారుగావడం. మరో పార్శ్యంనుంచి చూస్తే పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. ఇప్పుడు ఉద్యోగుల్లో సగానికి సగం ఏ భద్రతాలేని చిరుద్యోగులు. ఇక బాగా చదువుకొన్న పట్టణ నిరుద్యోగులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నారు. వేతన జీవుల్లో సైతం అసమానతలు ఊహాతీతంగా పెరిగాయి. ప్రభుత్వాల విధానాలు మరీ నిరంకుశంగా మారుతున్నాయి. కొన్ని సమస్యలపై పోరాడాలంటే దేశమంతా ఏకంగావల్సిన పరిస్థితి. విశాలమైన ఐక్యత, స్పష్టమైన దృక్పథం వుంటే తప్ప గెలాయించుకోవడం కష్టంగా మారుతున్న సందర్భం.

వీటిని ప్రతిఘటించడంలో, వీటినుంచి తట్టుకోవడంలో శ్రామిక వర్గం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ ఎన్నికల్ని మనం దూరదృష్టితో చూడగల్గితే ఖచ్చితంగా ఫలితాలు భిన్నంగా వుంటాయి. ఇందుకోసం ఎంతమందిని మనం ఒక తాటిమీదికి తేగల్గితే అంత స్పష్టంగా మన దారి సుగమం అవుతుంది.

# అమరజీవి ఏవియస్



ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) అమరులై అప్పుడే 18 సం॥లు గడిచాయి. అయినా ఆయన నేతృత్వంలో పనిచేసిన నాటితరం కార్యకర్తల హృదయాలలో నేటికీ ఆయన చిరంజీవే.

ఉపాధ్యాయ, ఉద్యమ పితామహులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్యగారు చూపిన ఆశయాలకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ను 1974లో స్థాపించడంలో ఏవిఎస్ గారు ముఖ్య భూమిక పోషించారు. ప్రధానకార్యదర్శిగా రెండున్నర దశాబ్దాల పాటు నాయకత్వం వహించి, యుటియఫ్‌ను ఒక సమరశీల సంస్థగా నిర్మించడంలో ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఒక ఆశయ బలంతో నడుంబిగించిన వ్యక్తి తన జీవితంలో ఎంతో సాధించగలరనేందుకు వెంకటస్వామిగారే ఒక ప్రత్యక్ష ఉదాహరణ.

నేడు ఉపాధ్యాయులు మెరుగైన అనేక సౌకర్యాలను అనుభవిస్తున్నారు. యుటియఫ్ కూడా అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రంలోనే అతిపెద్ద సమరశీల సంఘంగా నిలదొక్కుకొంది. ఉపాధ్యాయ ఉద్యమంలో నేటికి అగ్రగామి సంఘంగా ప్రధాన పాత్ర నిర్వహిస్తూనే వున్నది. దీనంతటి వెనుక ఏవిఎస్‌గారి వంటి మహనీయుల త్యాగం, దీక్ష, కృషి నేటి తరానికి ఆదర్శం.



**కె.జోజయ్య**
**యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు**

***పట్టుదల, పరిశ్రమల మేలు కలయిక ఏవిఎస్!***

ఆశయాలకు అంకితమైన వెంకటస్వామిగారు వాటిని అమలు పరచడంలోను పట్టువదలని విక్రమార్కుడుగానే వ్యవహరించే వారు యుటియఫ్ ఆశయాలు, నిబంధనావళికనుగుణంగా నిర్ణయాలు చేయడంలోను, వాటిని అమలు పరచడంలోను ఆయన కనబరచిన పట్టుదల, నిబద్ధతలు కార్యకర్తలకు ఎంతో ఉత్తేజాన్ని యిచ్చేవి. సంఘ నిర్ణయాలను ఆచరణలోనికి తేవడానికై నిరంతరం పరిశ్రమించడమే గాక, వివిధ స్థాయిలలో నాయకులు, కార్యకర్తలు అందుకనుగుణం గా పనిచేసేటట్లు ఉద్బోధించేవారు, ఉత్సాహపరచేవారు. ఎవరైనా అలసత్వాన్ని కనబరిస్తే నిర్మొహమాటంగా ఎత్తిచూపి, వారిని కార్యోన్ముఖులను గావించేవారు. అంతేగాదు, యుటియఫ్ సూత్రాలైన "అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ"లను నిబద్ధతతో ఆచరించిన వారే నిజమైన యుటియఫ్ కార్యకర్తలుగా ఎదగగలరని నిక్కచ్చిగా చెప్పేవారు.

***నిర్మాణ దక్షుడు, నిరంతర కృషీవలుడు!***

పటిష్టమైన నిర్మాణమే పదునైన ఉద్యమానికి బాటవేస్తుందని ఏవిఎస్‌గారు గట్టిగా నమ్మేవారు. కనుకనే రాష్ట్ర, జిల్లా, మండల / పట్టణ స్థాయిలలో యుటియఫ్ నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేసేవారు. నిబంధనావళికి భిన్నంగా ఎవరు వ్యవహరించినా నిష్కర్షగా ఖండించేవారు. సమరశీల పోరాట సంస్థగా యుటియఫ్ నిలబడాలంటే నిరంతర శిక్షణ, నిత్య పోరాటం అవసరమని భావించే ఏవిఎస్‌గారు ఆ రెండు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టేవారు. నిబద్ధత గల కార్యకర్తలే ఉద్యమశక్తియని గుర్తెరిగిన ఆయన అన్ని స్థాయిలలోను కార్యకర్తల శిక్షణా తరగతుల నిర్వహణకై ప్రణాళికలను రూపొందించేవారు. విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యమం, సామాజిక స్థితిగతులు మున్నగునవి ఆ శిక్షణా తరగతులలో బోధనాంశాలుగా వుండేటట్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టేవారు.

విద్యారంగ సమస్యలపైన, ఉపాధ్యాయ సమస్యల పైన సూత్రబద్ధ వైఖరితో రాజీలేని పోరాటం చేయడం ద్వారా మాత్రమే మన ఉద్యమ వ్యాప్తి సాధ్యమౌతుందని ఏవిఎస్ గారు ఉద్బోధించేవారు. అవినీతికి వ్యతిరేకంగా నికరంగా నిలబడి పోరాటాలు చేయడంలో పలు సూచనలిచ్చి కార్యకర్తలను ఉత్తేజపరిచేవారు. అట్లే ఐక్యఉద్యమాల అవసరాన్ని వివరించి, అట్టి ఉద్యమాలన్నిటిలోను యుటియఫ్ కార్యకర్తలు అగ్రభాగాన వుండేటట్లు ప్రోత్సహించేవారు.

ఉద్యమ కేంద్రాలుగా నిరంతర కార్యక్రమాలను నిర్వహించడానికి యుటియఫ్ శాఖలన్ని కార్యాలయా లను ఏర్పాటు చేసుకోవలసిన అవసరాన్ని గుర్తింపజేసి, అందుకు అవసరమైన కార్యాచరణను సూచించేవారు. విరాళాల సేకరణకై ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించడంతోపాటు శుభకార్యాలు, రిటైర్మెంటు వంటి పలు సందర్భాలలోను కానుకలు సేకరించే సాంప్రదాయాన్ని నెలకొల్పారు. విజయవాడ, హైదరాబాద్‌లలో నేడున్న రాష్ట్ర కార్యాలయాల నిర్మాణంలో ఆయన కృషి సాటిలేనిది. జిల్లాశాఖల కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడంలో అన్ని విధాలా సహాయ, సహకారాలను అందించేవారు. ఏవియస్ గారు అందించిన అట్టి సహకార, ప్రోత్సాహలతోనే జిల్లా శాఖలన్ని, మండల శాఖలు కొన్ని స్వంత కార్యాలయ భవనాలను నిర్మించుకొన్నవి.

### మంచి వక్త, మంచి రచయిత

వివిధ స్థాయిలో జరిగే యుటియఫ్ సమావేశాలలో విద్యా సదస్సులలో వెంకటస్వామి గారు చేసే ఉపన్యాసాలు, కార్యకర్తలను, ఉపాధ్యాయులకు ఉత్తేజాన్నిచ్చేవి; కార్యోన్ముఖుల్ని చేసేవి, తెలుగు భాషపై ఆయనకు మంచి పట్టువుండేది. కనుకనే ఉపాధ్యాయేతరులు కూడా ఆయన ఉపన్యాసాల పట్ల ఆకర్షితులయ్యేవారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే విద్యారంగ వ్యతిరేక ధోరణులను, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చూపే నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టే సందర్భంలో ఏవిఎస్ గారు చేసే ఉపన్యాసాలు కార్యకర్తలకు ఎంతో ప్రేరణనిచ్చేవి. అంతేగాదు ఆయన చేతనున్న కలం కూడా చాలా పదునైనదే. ఒక విషయంపై వ్రాయడం ప్రారంభిస్తే దానికి సవివరంగా, సాధికారికంగా వ్రాసేవారు.

### సమయపాలన, పొదుపు

ఏవిఎస్ గారు అంతటి నాయకుడైనను నిర్ణీత వేళల్లో రాష్ట్ర కార్యాలయ విధులకు హాజరయ్యేవారు. ఉ॥ 8 గం॥లకే ఆఫీసు హాజరు పట్టికలో సంతకంచేసి, ఆ రోజు పనికి ఉపక్రమించే వారు. సంఘం సొమ్మును పొదుపుగా వాడడంలో ఆయనకు ఆయనేసాటి. ఉపాధ్యాయుల విరాళాలతో వచ్చిన సొమ్మును స్వంత సొమ్ముకంటే ఎక్కువ పొదుపుగా వాడాలని నిరంతరం చెప్తుండే వారు. మండల శాఖల నుండి రాష్ట్ర సంఘం వరకు జమాఖర్చుల లెక్కలను క్రమం తప్పకుండా ఆడిటింగ్ చేసే విధానాన్ని గట్టిగా అమలుపరచేవారు.

### పత్రిక, ప్రచురణల విభాగాల్ని పటిష్టపరచడం!

ఉద్యమవాణిగా "ఐక్యఉపాధ్యాయ"ను తీర్చిదిద్దడంలోను, సమకాలీన సమస్యలపై ధీటైన సంపాదకీయాలు వ్రాయడంలోను ఏవియస్ గారి శైలి ప్రత్యేకత కలిగివుండేది. సంపాదకీయాలసారంగా విమర్శనాత్మక కార్టూన్లను పత్రిక ముఖచిత్రంగా తీసుకొని రావడంలో ప్రత్యేక దృష్టి పెట్టేవారు. వారి నిర్వహణలో దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు ముద్రించిన పత్రిక ముఖచిత్ర కార్టూన్లు ఐక్యఉపాధ్యాయ పత్రికకు ఒక హైలైట్‌గా వుండేవి. పత్రికలో వివిధ శీర్షికల క్రింద సమయోచిత వ్యాసాలు, కథనాలు ప్రచురించడంలో వారి గైడెన్స్ ఎంతగాను ఉపయోగపడుతుండేది.

ఇంటర్నెట్ వంటి సాంకేతిక సౌకర్యాలు అంతగాలేని ఆ రోజులలో ఉద్యమ కార్యకలాపాలపైన, తక్షణ కర్తవ్యాలపైన, వివిధ ప్రభుత్వ శాఖలలో చేసిన ప్రాతినిధ్యాలపైన తాజా సమాచారాన్ని అందించవలసిన అవసరముండేది. అందుకై "యుటియఫ్ వార్తలు" అనే చిన్న పత్రిక ఏవియస్‌గారి ఆధ్వర్యంలో రెగ్యులర్‌గా ప్రచురించబడి, కార్యకర్తలకు కరదీపికగా అందించబడుతుండేది.

ప్రచురణల విభాగం తరపున "అధ్యాపకదర్శినిలు" పేరుతో జిఓల సంపుటాల ప్రచురణ, ఉపాధ్యాయులకు ప్రత్యేక డైరీని (1981) తీసుకొని రావడం, 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు (1994) పుస్తకం అందించడంలో ఏవియస్‌గారి పాత్ర మరువలేనిది. యుటియఫ్ ప్రచురణల విభాగాన్ని ఒక ప్రచార విభాగంగా తీర్చిదిద్దిన ఘనత ఏవియస్‌గారిదే!

### కార్యకర్తల పట్ల ఆదరాభిమానాలు

కార్యకర్తలందరితో వెంకటస్వామిగారు ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవారు. ఎంత చిన్న కార్యకర్తనైనా గౌరవంగా పలకరించేవారు. చెరగని చిరునవ్వు ఆయనకు ఆభరణంగా వుండేది. కార్యకర్తల వ్యక్తిగత యిబ్బందులను తెలుసుకొని తగిన సలహాలు, సూచనలు యిస్తుండేవారు. కార్యకర్తల కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండటం ద్వారా ఉద్యమానికి వారి సహకారాన్ని రాబట్టేవారు.

### ఆదర్శ జీవనం, త్యాగం!

ఏవియస్ గారి వ్యక్తిగత కుటుంబ జీవనం ఎందరికో ఆదర్శవంతంగా వుండేది. పూర్తికాలం పనిచేస్తేనే ఉద్యమ నిర్మాణాన్ని ఆశించిన విధంగా చేయగలుగుతామని భావించిన ఆయన 1974లోనే వాలంటరీ రిటైర్మెంటు తీసుకొని విజయవాడకు కుటుంబాన్ని మార్చారు. 2001 మార్చి 21న తుది శ్వాస విడచేవరకు పూర్తికాలం తన జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేసిన త్యాగధనుడు ఎవియస్‌గారు. ఆ త్యాగానికి అన్ని విధాలా అండగా నిలచిన వారి శ్రీమతి సత్యవతి గారిని కూడా యీ సందర్భంలో స్మరించుకోవడం సముచితమవుతుంది. సంఘం కల్పించిన కనీస వసతులతోనే జీవనాన్ని సాగిస్తూ సత్యవతిగారు వెంకటస్వామిగారి వెంట అన్ని విధాలా తోడుగా వున్నారు. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో దాదాపు 15 సం॥లు వారితో కలసి పనిచేసే అవకాశం నాకు లభించింది. ఆ అవకాశమే నేను వారి ఆదర్శ జీవనాన్ని, నిబద్ధతను, నిరంతర పరిశ్రమను దగ్గరగా చూసి, నన్ను నేను సరిదిద్దుకోవడానికి దోహదపడింది.

ఏవియస్ గారి జీవితం, ఉద్యమ ప్రస్థానం కార్యకర్తలందరికి ఆదర్శప్రాయమైనది. వారు చూపిన ఆశయాల బాటలో నిబద్ధతతో పనిచేయడం ద్వారా మాత్రమే నేటితరం కార్యకర్తలు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌కు నిజమైన వారసులు కాగలుగుతారు. ఉపాధ్యాయులు, ముఖ్యంగా యుటియఫ్ కార్యకర్తలు తమకు లభించిన అవకాశాలను అలంకారప్రాయంగా గాక, బాధ్యతగా భావిస్తూ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై నికరంగా నిలబడి పనిచేయడమే ఏవియస్ గారికి మనమర్పించే నిజమైన నివాళి అవుతుంది.

**జోహార్ అమరజీవి అప్పారి వెంకటస్వామి గారు!**

## ఏవిఎస్ వర్ధంతి సభలు జరపండి

**ఉపాధ్యాయ ఉద్యమ అగ్రనాయకులు, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 2001 మార్చి 21న మరణించారు. ఆదర్శవంతమైన, త్యాగపూరితమైన ఆయన జీవితం నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో అన్ని జిల్లా / డివిజన్ / పట్టణ / మండల కేంద్రాలలో మార్చి 21 నుండి 31 వరకు ఏవిఎస్ వర్ధంతి సభలు నిర్వహించి నివాళులర్పించాలని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ పరిస్థితులను వివరించి తదుపరి కార్యాచరణకు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలని యుటియఫ్ కోరుతున్నది.**

# పిల్లల పాఠ్యాంశాలు ఎలా ఉండాలి?

**జి.హేమసరిత,** ఎం.పి.పి.స్కూల్, తుమ్మూరు మెయిన్, నాయుడుపేట(మం), ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా



ప్రతి రోజూ నేను నిరాశతోనే ఇంటి నుండి పాఠశాలకు బయలుదేరుతాను. 'ఈ సం॥ మన పాఠ్య పుస్తకాలు మారుతాయట' అన్నమాట ఎవరి నోటయినా వినగానే నాలో ఒక కొత్త ఆశ మొదలవుతుంది. ఈ విద్యా సంవత్సరం అయినా సంతోషంగా పిల్లలకు పాఠాలు చెప్పవచ్చున్న చెప్పలేనంత ఆశ కల్గుతుంది. కానీ ఏం లాభం? కొత్త పాఠ్యపుస్తకాలను చూడగానే నా ఆశ పూర్తిగా నీరుగారిపోతుంది. చెప్పలేనంత అసంతృప్తి, ఆవేదన, నిస్సహాయత నన్ను ఆవహిస్తాయి. ఇలానే ప్రతి విద్యా సంవత్సరమూ గడచిపోతుంది.

మొదట్లో బ్రతుకు తెరువు కోసం సంపాదించిన ఉద్యోగమైనా వృత్తి మీద గౌరవంతో రానురానూ ఎన్నో ఆశలతో, ఆశయాలతో, ఆవేశంతో ఓ సామాజిక బాధ్యతతో విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలన్న నా తపనను ఈ పాఠ్య పుస్తకాలు తీర్చలేవని నాకు బాగా అర్థ మయింది.

విద్యార్థులను మన సమాజానికీ, దేశానికీ పనికి వచ్చే భావిభారత పౌరులుగా పరిచయం చేయగలిగే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే వుంటుంది. ఇంతటి శక్తివంతమైన, బాధ్యతాయుతమైన ఉపాధ్యాయుడు పాఠశాలలో వాడే ఆయుధం 'పాఠ్యపుస్తకం'. ఇలాంటి పాఠ్య పుస్తకాలు మంచి, చెడుల మధ్య విచక్షణ గురించి చెప్పాలి. సత్యము, అసత్యము మధ్య, ధర్మము అధర్మము మధ్య తారతమ్యం గురించి చెప్పాలి. విద్యార్థులలో పెంపొందవలసిన విలువల గురించి బోధించాలి. మన పాఠ్య పుస్తకాలు, ముఖ్యంగా భాషావాచకాలు వీటిని బోధిస్తున్నాయా? అన్నది మనం తరచి తరచి ఆలోచించవలసిన అంశం.

**సాధారణంగా పిల్లలకు బోధించాల్సిన పాఠ్యాంశాలు :**

1. విద్యార్థులు సమాజం గురించి ఆలోచింపచేసేవిగా వుండాలి. తమ కర్తవ్యం ఏమిటో తెలిపేవిగా ఉండాలి.
2. స్ఫూర్తిని నింపేవిగా ఉండాలి.
3. పిల్లలలో నైతిక విలువలను నేర్పేవిగా ఉండాలి.
4. దేశభక్తిని పెంపొందించేవిగా ఉండాలి.
5. పెద్దల పట్ల, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించే విధంగా ఉండాలి.
6. పిల్లల భవిష్యత్తుకు వారంతట వారే ప్రణాళికలు వేసుకునే విధంగా ఉండాలి.

ఇవేమీ లేని పాఠ్యాంశాలు దేనికోసం బోధించాలి? బోధించి సాధించేది ఏమిటి? ఒక పాఠ్యాంశానికి ఇతివృత్తం 'దేశభక్తి' అని చెప్పుకుంటాం. మరి పిల్లలలో దేశభక్తిని పెంపొందించే సమరయోధుల వీరగాథలు చెప్పడం అవసరం కాదా? "నువ్వు బాగా చదివి పెద్దవాడై సమాజానికి ఉపయోగపడాలి" అని పదే పదే పిల్లలకు చెబుతాం.. ఎలా ఉపయోగపడాలో చెబుతున్నామా? మన పాఠ్యపుస్తకాల ద్వారా ఆ మార్గాన్ని చూపెడుతున్నామా?

ఎందరో మనకు మార్గదర్శకులున్నారు. దేశంకోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ అల్లూరి సీతారామరాజులాంటి వారిని పరిచయం చేయవచ్చు. భాషా సాహిత్యాల ద్వారా ప్రజల్లో మార్పు తేవడానికి ప్రయత్నించిన రవీంద్రనాథ్ ఠాగూర్, గురజాడ అప్పారావు లాంటి వారిని గురించి పాఠాలు ఉండాలి గదా! తాము నమ్మి తెలుసుకొన్న శాస్త్రీయమైన విషయాలను తెలపడానికి మత మౌఢ్యాన్ని ఎదుర్కొని ప్రాణాలర్పించిన సోక్రటీసు వంటి తత్వావేత్తల గురించి బ్రూనో వంటి శాస్త్రవేత్తలను గురించిన పాఠ్యాంశాలు ఉంటే పిల్లల్ని ఉత్తేజితుల్ని చేస్తాయి.

ఈ ఆధునిక యుగంలో అందరూ సాఫ్ట్‌వేర్ రంగంవైపు పరుగులు తీస్తున్నారంటే కేవలం మిగతా రంగాల గురించి మనం పిల్లలకు పరిచయం చేయకపోవడమే. దేశం...సమాజాభివృద్ధికి అన్ని రంగాలు అభివృద్ధి చెందవలసిన ఆవశ్యకత ఉంది కదా! మరి ఏ రంగాన్ని ఎంచుకోవాలి? దేనిలో తన ప్రయాణాన్ని సాగించి అభివృద్ధి సాధించాలో అన్న ఆలోచన విద్యార్థి దశలోనే మొదలు కావాలి కదా! మరి ఈ ఆలోచనను మన పాఠ్య పుస్తకాలు పిల్లలలో కల్గిస్తున్నాయా? ఆలోచించాలి.

నా చిన్నతనంలో నేను నేర్చుకున్న పాఠాలలో అక్బర్, బాబర్ లాంటి మహమ్మదీయులు మన దేశాన్ని పరిపాలించారని... శ్రీకృష్ణ దేవరాయల పరిపాలనలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారని... అశోకుడు రోడ్డు పక్కన చెట్లు నాటించాడని చదివిన సంఘటనలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మరి ఇలాంటి పాలకుల గురించి, ఇలా మనసును కదిలించే సంఘటనల గురించి మన పిల్లలు చదవాల్సిన అవసరం లేదా?

"బడికి వెళ్ళి చదవడం అంటే అక్షరాలు నేర్చుకుని పదాలు, వాక్యాలు చదవడం కాదు. సమాజాన్ని చదవడం, ప్రపంచాన్ని చదవడం... మానవ సంబంధాలను చదవడం. భయాలు, కష్టాలు కన్నీళ్లు లేని ప్రపంచంకోసం ప్రయత్నించడం కాదా? ఇదే గదా అందరి ఆశయం. మరి ఈ లక్ష్యాన్ని మన పాఠ్య పుస్తకాలు ఎంత

వరకు సాధిస్తున్నాయో ఆలోచించాలి.

ప్రభుత్వం నిర్బంధ విద్యను అమలు చేయడానికి కారణం ఏంటి? ఇష్టం ఉన్నా, లేకున్నా 5 సం॥లు నిండిన పిల్లవాడు పాఠశాలలో ఉండి తీరాల్సిందే అనే కదా!... అంటే దానిలో ఎంతోకొంత ప్రయోజనం ఉందన్నమాటే కదా! అంటే విద్యార్థి పాఠశాలకు వచ్చాక ఇంటికిపోయే ఆలోచన మాని తరగతి గదిలోనే మైమరిచిపోయే విధంగా మన పాఠ్యాంశాలు ఉండాలి కదా!

ఒక ఉపాధ్యాయునిగా ఈ అంశాలన్నీ ఆలోచిస్తే మన పాఠ్యాంశాలు ఎలా ఉండాలో బోధపడుతుంది.

**మన పాఠ్యాంశాలు ఎలా ఉండాలి?**

1. బహుళ సంస్కృతుల, భిన్న మతాలకు వేష భాషలకు నిలయమైన భారత దేశ ఔన్నత్యాన్ని నిలిపే పాఠ్యాంశాలు వుండాలి. అలానే అనాదిగా వస్తున్న చెడు సంప్రదాయాలను మూఢనమ్మకాలను నిర్మూలించేలా ఉండాలి.
2. దేశంకోసం పోరాడిన అమర వీరుల గాథలు, కళలు, క్రీడలు, సైన్సు, రాజకీయాలు మొ॥ రంగాలలో విశేష కృషి చేసిన మహనీయుల గాథలు ఉండాలి.
3. ప్రతీ పాఠం ద్వారా ఒక కొత్త సమాచారాన్ని పిల్లలకు అందించాలి. ఇదే పిల్లలలో జ్ఞానాన్ని కల్గిస్తూ... అవసరమైన సందర్భంలో అనుపయుక్తం చేయగల సామర్థ్యాన్ని కల్గించాలి.
4. భాషలోని పాఠ్యాంశాల ద్వారా నీతిని గ్రహించగలగాలి. మంచి చెడుల విచక్షణ, తర్కాన్ని పెంపొందించగలగాలి.
5. పాఠం వింటున్నంతసేపూ పాఠ్యాంశాలు విద్యార్థిని కట్టి పడేయాలి. దాని సారాంశం మనసుకు హత్తుకుపోయేలా వుంటూ జీవితకాలం మరువలేని విధంగా ఉండాలి.
6. పాఠ్యాంశాలు విద్యార్థికి కర్తవ్యాన్ని బోధించేవిగా అభివృద్ధికి సరికొత్త మార్గాలను అన్వేషింపచేసేవిగా, లక్ష్యాలను నిర్దేశించేవిగా ఉండాలి.
7. పాఠ్య పుస్తకాలు విద్యార్థి నేస్తాలుగా మారాలి. అలాంటి పాఠాలు రావాలి. అంటే భయం పోవాలి. పాఠాన్ని ప్రేమించే విధంగా పాఠ్యాంశ స్వభావం ఉండాలి.
8. పాఠం నేర్పుతున్నామన్న ఆలోచన టీచరుకుగానీ, నేర్చుకుంటున్నామన్న స్పృహ విద్యార్థికిగానీ ఉండకూడని విధంగా బోధించేటట్లు పాఠ్యాంశాలు ఉండాలి.
9. పిల్లలకు కథలు నచ్చినంతగా పాఠాలు నచ్చడం లేదు. అంటే పాఠాలలో పిల్లలకు నచ్చనిది ఏదో ఉందనే కదా! ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యాంశాలను పిల్లలకు నచ్చే విధంగా వారిని ఆకర్షింపచేసే విధంగా తయారు చేయాలి.
10. పాఠ్యాంశాలు పిల్లలకు నిజజీవితంలో ఎదురయ్యే పరిస్థితులు, సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చూపాలి. వాటి పరిష్కార మార్గాలను ఆలోచింపజేయాలి.
11. పాఠ్యాంశాలు సహజత్వానికి దగ్గరగా, ఆలోచింపచేసేవిగా, మానవ సంబంధాలను గౌరవింపచేసేవిగా... సృజనాత్మకతను పెంపొందించేవిగా ఉండాలి.
12. పాఠ్యాంశాలు ఎప్పుడూ లక్ష్యాధారంగా ఉండాలి. పిల్లలలో లక్ష్యాన్ని, గమ్యాన్ని నిర్దేశించేవిగా ఉండాలి. పిల్లలకు కర్తవ్యాన్ని బోధపరచగలగాలి. సమాజంలో వారి పాత్రను గుర్తు చేస్తూ... సమాజం పట్ల వారి బాధ్యతను నిర్వర్తించేలా పిల్లలను ముందుకు తీసుకువెళ్ళగలగాలి.

సమాజంలో గొప్పగొప్ప విజయాలు సాధించి మహానుభావులుగా, నాయకులుగా నిరూపించుకున్న వాళ్ళందరూ పాఠశాలలో చదివి వచ్చినవారే. ఎవరికి తెలుసు? మన తరగతులలోనూ ఇలాంటి వారూ ఉన్నారని? పిల్లలు పాఠశాలలో ఉన్న ప్రతి క్షణమూ విలువైనదని మనం గుర్తించి వారిని మేధావులుగా మనం తయారు చేయలేమా?

దీనికోసం ప్రతి ఉపాధ్యాయుడూ విద్యా పోరాటాన్ని తరగతి గదిలోనే మొదలు పెట్టాలి. ఈ పోరాటానికి ఆయుధంగా పాఠ్య పుస్తకాన్ని వాడుకోవాలి. ఈ ఆయుధాన్ని సమర్థవంతంగా ఉపయోగిస్తే మన తరగతి గదులలో గాంధీజీలు పుట్టకపోయినా... గాడ్సేలు మాత్రం ఖచ్చితంగా పుట్టరు. ☯

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు. **- సంపాదకవర్గం**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **-సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**




# శ్రీ కె.యస్. లక్ష్మణరావు నామినేషన్

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానికి పిడిఎఫ్ అభ్యర్థిగా శ్రీ కె.యస్.లక్ష్మణరావు మార్చి 1న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ సభ జరిగింది. 2000మంది అభిమానులు ఈ సభలో పాల్గొన్నారు. సభకు ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజా సమస్యలను ప్రస్తావన చేయడంలోను, ప్రభుత్వాన్ని నిలదీయడంలోను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా నిజమైన ప్రతిపక్షంగా శాసనమండలిలో వ్యవహరిస్తున్నామన్నారు. ప్రజలగొంతును శాసన మండలిలో వినిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. ఈ కృషికి లక్ష్మణరావు వంటి వ్యక్తులు తోడైతే మరింత క్రియాశీలకంగా వ్యవహరించగలం కాబట్టి ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు.

మరో ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా నికరంగా ప్రజా ఉద్యమాల వాణిని శాసన మండలిలో వినిపిస్తున్నామని లక్ష్మణరావు గెలుపుకు అందరం కృషి చేయవలసిన అవసరం వుందన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ లక్ష్మణరావు వంటి నిజాయితీపరులైన వ్యక్తులు శాసనమండలిలో ఉండాల్సిన అవసరం వుందని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులను నిలువరించి శాసన మండలికి నిజాయితీపరులైన లక్ష్మణరావు వంటి వారిని గెలిపించుకోవలసిన బాధ్యత అందరిది అన్నారు. ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బెనహర్ మాట్లాడుతూ లక్ష్మణరావు గెలుపుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతాంజనేయప్రసాద్ మాట్లాడుతూ విద్య కార్పొరేటీకరణ కాకుండా నిలవరించబడాలంటే లక్ష్మణరావు వంటివారు శాసనమండలికి ఎన్నికకావటం ఆవశ్యం అన్నారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమేశ్వరరావు మాట్లాడుతూ లక్ష్మణరావు గెలుపుకు పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి శాసనమండలిలో ప్రజా ఉద్యమాలకు అండగా పోరాడతానని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపిస్తానని అన్నారు. అనంతరం కలక్టరేట్ వరకు భారీ ర్యాలీతో వెళ్ళి నామినేషన్ వేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, డిగ్రీ అధ్యాపక సంఘ రాష్ట్ర నాయకులు రాజగోపాల్, పిఇటి అసోసియేషన్ నుండి కె. నాగేశ్వరరావు, సిహెచ్.కొండయ్య, పి.డి. అసోసియేషన్ నుండి ఎస్.కె.కరీముల్లా, ఎయిడెడ్ అధ్యాపక సంఘం నుండి కైలాస్ నాథ్, ప్రజారోగ్య వేదిక నుండి డా॥ సాయిప్రసాద్, ఎం.టి.ఏ నుండి అజీజ్, ఇషాక్, ఎల్.ఐ.సి. నాయకులు సురేష్, సి.ఐ.టి.యు. నాయకులు వై.నేతాజి, జి.విజయకుమార్, అవగాహనా సంస్థ నుండి కొండా శివరామిరెడ్డి, మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బోసుబాబు, బాధ్యులు హేమలత, కాంట్రాక్ట్ లెక్చరర్స్ నాయకులు రత్నకుమారి, పాలిటెక్నిక్ నుండి కృష్ణ నాయక్, ఆర్‌టిసి నుండి డి.వి.స్వామి మెడికల్ రిప్స్ శేఖర్ రెడ్డి, బి.ఎస్.ఎన్.ఎల్. నుండి నాగేశ్వరరావు, పోస్టల్ రామకృష్ణ, రైతు రక్షణ వేదిక నాయకులు ఎన్.వేణుగోపాల్, ప్రైవేట్ స్కూల్స్ నాయకులు ఖాన్, బ్యాంక్ ఉద్యోగుల నాయకులు సాంబశివరావు, ఎస్‌టియు గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వి.శ్రీనివాసరావు, రామచంద్రయ్య, కృష్ణా జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రసాద్, ఏపిటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.బసవలింగారావు, ఎస్.కె.చాంద్ భాషా, కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సీతారామయ్య, రామారావు, యుటియఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు ఎం.డి.గౌస్, కె. నాగమల్లేశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లెనిన్‌బాబు, ఎస్‌పి మనోహర్ కుమార్, రెండు జిల్లాల ఎన్నికల బాధ్యులు కె.ఏ.ఉమామహేశ్వర రావు, ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




## ఐ.వి. గెలుపుకు ఐక్యంగా పని చేద్దాం

# శ్రీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.) నామినేషన్

ఉపాధ్యయ ఉద్యమ సారధి, నీతి,నిజాయితిగల ఐవి గెలుపుకు అందరూ ఐక్యంగా పని చెయ్యాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.

ఉభయగోదావరి జిల్లాల శాసన మండలి అభ్యర్ధిగా ఇళ్ళ వెంకటేశ్వరావు(ఐవి) నామినేష్ సందర్భంగా యుటిఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన మార్చి 2న స్థానిక లేడిస్ క్లబ్ ఆవరణలో బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్పొరేట్‌లకు ధీటుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపక, కార్మికులు, పెన్షనర్‌లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాసంఘాలు బలపర్చుతున్న అభ్యర్థులే ఎమ్ఎల్‌సి ఎన్నికల్లో గెలుపొందుతున్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాలో జార్జివిక్టర్, రాము సూర్యారావులు సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సామాన్య వ్యక్తులు ఎమ్మెల్సీలుగా గెలుపొందారన్నారు. అలుపెరుగని ప్రజాఉద్యమాల నేపథ్యంలోనే ఎమ్ఎల్‌సి ఎన్నికలల్లో విజయం సాధించడం జరుగుతుందన్నారు. విరివిగా ఓటర్లను కలసి ఐవి గెలుపుకు కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృత ప్రచారం చెయ్యాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐవిని గెలిపించాల్సిన అవసరం తదితర అంశాలను పట్టభద్రులకు అర్ధమయ్యేలా వివరించాలన్నారు. ఆర్భాటపు ప్రచారాలు కాకుండా ఓటర్లు ఆలోచించే విధంగా అభ్యర్థించాలన్నారు. కష్టపడి పనిచేస్తే విజయం దానంతట అదే సునాయాసంగా వరిస్తుందన్నారు.

ఐవి గెలుపుకు అనేక సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో మరింత కష్టపడి పని చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలు, ఉద్యమ కారులు, ప్రజాసంఘాలు వివిధ రంగాల నుంచి మద్దతు ఐవికి లభిస్తుండడం శుభపరిణామమన్నారు. పిడిఎఫ్‌గా ఏర్పడి అనేక సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించామన్నారు.

మరో ఎమ్ఎల్‌సి కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఒక శాతం ధనవంతుల వద్ద 53 శాతం ప్రజలసొమ్ము దాగి ఉందన్నారు. చట్టసభల్లో 83శాతం మంది ధనవంతులు కోటీశ్వర్లు ప్రజాప్రతినిధులుగా ఉన్నారన్నారు. సామాన్యుల గొంతును వినిపించే వారు లేకపోవడం వల్లనే ఈ దేశం ఇంకా వెనుకబడి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. చట్ట సభల్లో ఖచ్చితంగా సామాన్యుల ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఢిల్లీలో ఒక సామాన్యుడికి పట్టంకట్టడం వల్లనే అక్కడ విద్యావైద్యరంగాలకు కేరళ తరువాత అత్యధిక నిధులను కేటాయించారన్నారు. ఐవి కూడా సామాన్య కుటుంబం నుంచే వచ్చారని ఉపాధ్యాయ ఉద్యమంలో మండలి స్థాయి నుంచి రాష్ట్ర నాయకుడుగా, జెఏసి సెక్రటరీ జనరల్‌గా, ఫ్యాఫ్టో ఐక్యఉద్యమాల్లో కలసి పని చేసిన ఐవి లాంటి వ్యక్తిని శాసన మండలికి పంపించాల్సిన భాద్యత అందరిపైనా ఉందన్నారు. ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీలు 5గురు ఉన్నామని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సమస్యలపై ప్రశ్నించామన్నారు. ప్రత్యక్ష ఉద్యమాలో సైతం పాల్గొంటున్నామన్నారు. అనేక ఉద్యమాలు బయట జరుగుతుంటే పిడిఎఫ్ ఎమ్ఎల్‌సిలుగా శాసన మండలిలో ఉద్యమాలకు మద్దతుగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. ఈ తరుణంలో ఎమ్ఎల్‌సి గొంతులు మండలిలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు మరింత ముందుకు వెళ్ళాలంటే ఐవి ని గెలిపించాలన్నారు.

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికలు వచ్చే సాధారణ ఎన్నికలకు నాంది పలకాలని, కార్పొరేట్ శక్తులకు దడ పుట్టించేదిగా ఐవి గెలుపు ఉండాలని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యంగా పని చేసి ఆయనను శాసన మండలికి పంపించాలన్నారు.

ఎమ్ఎల్‌సిలు బొడ్డు నాగేశ్వరరావు, యండపల్లి శ్రీనివాసులరెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుతం శాసన మండలిలో 4పిడిఎఫ్, 1స్వతంత్ర ఎమ్మెల్సీలు మాత్రమే ప్రజా సమస్యలపై పోరాడడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో 10 ఎమ్ఎల్‌సి స్థానాలను గెలుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యా, ఆరోగ్యం ఉపాధి అవకాశాలు సక్రమంగా అందాలంటే ప్రభుత్వరంగం బలోపేతం కావాలన్నారు. అటువంటి వ్యవస్థ బలోపేతం కోసం ఉద్యమాలు

చేసే ఎమ్ఎల్‌సిలను గెలిపించుకోవాలన్నారు. సిపిఎస్ పై పిడిఎఫ్ గా ఉన్న ఎమ్ఎల్‌సిలు మాత్రమే పోరాడుతున్నామన్నారు. ఈ తరుణంలో ఐవిని గెలిపించి పిడిఎఫ్ బలాన్ని పెంచాలన్నారు.

భద్రాచలం మాజీ ఎమ్ఎల్ఎ సున్నం రాజయ్య మాట్లాడుతూ నిరంతరాయంగా ఉద్యమాలు చేస్తున్న నాయకుల గెలుపుకోసం పని చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ నాయకులు పి.రాజేంద్రన్, నాగటి నారాయణ, ఎన్.అరుణ కుమారిలు మాట్లాడుతూ చట్ట సభలలో ప్రజలకు అవసరమైన చట్టాలను ఈ రాజకీయ పార్టీలు చెయ్యడం లేదని, కార్పొరేట్ వ్యక్తుల కొమ్ముకాసే వారిగానే తయారయ్యారన్నారు. అట్టడుగు ప్రజల కోసం పని చేసే వారిని మనం ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ఇంటింటికి ప్రచారానికి తిరుగుతున్నప్పుడు ఐవికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఇది ఉద్యమాలకు కార్పొరేట్ శక్తుల మధ్య జరుగుతున్న పోటీ అన్నారు.

ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాల్మన్ రాజు మాట్లాడుతూ హక్కుల సాధనకు సౌకర్యాల కల్పనకు పిడిఎఫ్ ఎమ్ఎల్‌సి లను గెలిపించాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. ప్రభుత్వాలను కొన్ని కార్పొరేట్ శక్తులు మాత్రమే నడిపిస్తున్నాయన్నారు. దాంతో విద్యా వైద్యం వంటి కీలకరంగాలు ప్రైవేట్ పరం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం చివరి వరకూ పోరాడే వ్యక్తి ఐవి అన్నారు.

ఉభయగోదావరి జిల్లాల ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకుడు సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే ఐవి గెలుపుకోసం ఎల్ఐసి తదితర అనేక ఉద్యోగ సంఘాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిలు మాట్లడుతూ నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాతంత్ర ఉద్యమాలు, హక్కులపై అణచివేత చర్యలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఐవి గెలుపు ఆవశ్యకత ఉందన్నారు . కార్పొరేట్ శక్తులకు దీటుగా పని చేయాలన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఒకటికి రెండుసార్లు ఓటర్లను కలసి అభ్యర్థల గురించి వివరించాలన్నారు. ఉద్యమకారులు, కార్పొరేట్‌శక్తులకు మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఐవికు 95శాతం మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితర వర్గాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెఎసి మాజీ ఛైర్మెన్ ఆచంట రామానాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, పివి నరసింహారావు, జి.ప్రభాకరవర్మ, కె.సురేష్ కుమార్, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కెవి శేఖర్, ఎస్. వెంకట్రావు, దొరబాబు, ఎపిటిఎఫ్ నాయకులు బి.ఎ. సాల్మన్ రాజు, సుబ్రమణ్యం, యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి. కామేశ్వరరావు, పశ్చిమగోదావరి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.గోపీమూర్తి, పి.జయకర్, ఉపాధ్యా యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిత

# జవాను అన్న

– యర్రాబత్తిన మునీంద్ర, నాయుడుపేట నెల్లూరు జిల్లా

కన్నీరొద్దిన కశ్మీరమ్మున
కొండలు ఎక్కి
కోనలు ఎక్కి
పదపద పదమని
పదమునే పలికి
గుండుకెదురుగా గుండెను చూపి
శత్రుశేషమును సమూలమ్ముగా
అంతం చేయుటే గమ్యమాయెను
తిండి తిప్పలు తిలోదకాలై
ఆశ నిరాశల ఆహుతి గాంచి
ఆటపాటలను అసాధ్యమంటు
ఇష్టాయిష్ట ప్రశ్నేలేని
దుష్ట సేనల వేటల మునిగి
నిలబడి కలబడి
నివారించుటకు
ప్రాణమునే పణంగ పెట్టి
భారతీయుల భావి తరాల
రక్షణయే అంతిమ లక్ష్యం
త్యాగ నిరతికి దేశ భక్తికి
నువ్వే నువ్వే ఏకైక చిహ్నం...
రేపటి పౌరుల మార్గదర్శిగా
క్రమశిక్షణకు మారు రూపుగా
నిలిచిన జవాను అన్న...
నా అన్నా...!
మరల వస్తానని
ఇంట మాటిచ్చావు
గుర్తుగా ఉత్తరం
రాసి పంపావు
గన్నుతో సావాసం
ఉందిలే అన్నావు
ఆకలి దప్పులు
రావు నాకన్నావు
సాహసం ఉన్నోడే
సైనికుడన్నావు
కాపలా కాదురా
బాధ్యతే అన్నావు
భరతమాతే నాకు
మాతృమూర్తన్నావు...
తల్లి ఒడిలోకే చేరిపోయావు...
నువ్వు రావని తెలిసి
నా గుండె పగిలి
కన్నీరు ఉబుకుతున్నది....

## ఐక్య ఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ` | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ` | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ` | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ` | 11,000/- |

## ఐక్య ఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ` | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ` | 650/- |
| దశాబ్ది చందా | - ` | 1250/- |




# శ్రీ పాకలపాటి రఘువర్మ నామినేషన్

యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్‌టియు మరియు పలు ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపర్చిన పాకలపాటి రఘువర్మను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాల్సిందిగా కోరుతూ విశాఖపట్నం నగరంలోని జల విహార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు.

మార్చి 2న ఉదయం 10 గంటలకు విశాఖపట్నం నగరంలోని జివిఎంసి కార్యాలయం వద్దగల గాంధీ విగ్రహం నుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి 1000మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మహార్యాలీని నిర్వహించడమైనది.

కలెక్టర్ కార్యాలయంలో పాకలపాటి రఘువర్మ తన నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ శ్రీ కాటమనేని భాస్కర్ గారికి అందించి నామినేషన్ దాఖలు చేయడమైనది.

అనంతరం విశాఖనగరంలోని జలవిహార్ ఫంక్షన్ హాల్‌లో ఏపిటిఎఫ్ 257 రాష్ట్ర అధ్యక్షులు రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం, సిపిఎస్ రద్దు కోసం జరిగే పోరాటాలలో ముందుంటానని, అవకాశవాదులకు గాకుండా ఉద్యమాల నుండి వచ్చిన తనకు, ప్రథమ ప్రాధాన్యత ఓటుతో తన విజయానికి కృషి చేయాల్సిందిగా కోరారు.

సమావేశంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాండురంగ వరప్రసాద్, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు గాజుల నాగేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, డి.రాము, యుటియఫ్ రాష్ట్ర మహిళా నాయకులు కె.విజయగౌరి, ఎస్‌సిఎస్‌టియుఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్‌సిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పోతల దుర్గారావు, స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నాయకులు మస్తాన్‌రావు, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి రాజులు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ, ఉద్యమ ఆవశ్యకతను వివరించి, ఉద్యమ అభ్యర్థి రఘువర్మను గెలిపించేందుకు అన్ని ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఏపిటిఎఫ్ 257 రాష్ట్ర నాయకులు ఎస్.వి.అనిల్ కుమార్, డి.సరస్వతి, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు సన్యాసిరావు 3 జిల్లాల యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

యుటియఫ్ నుండి శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు, జిల్లా నాయకులు ఆరిక భాస్కరరావు, దండు ప్రకాశరావు, యండ ఉమాశంకర్, పి. సూర్యప్రకాష్, విజయనగరం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమేష్‌చంద్ర పట్నాయక్, ఎస్.మురళీమోహన్, నాయకులు కె.శేషగిరి, నిర్మల, విశాఖపట్నం జిల్లా ప్రధానకార్యదర్శి చిన్నబ్బాయి, నాయకులు వై.ఏ.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.


**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

- సంపాదకవర్గం

# భౌతికశాస్త్రవేత్తేకాదు “భౌతికవాద” శాస్త్రవేత్త కూడా




నక్షత్రాలలో, సూర్యుడులో హైడ్రోజన్ వాయువు విచ్ఛిన్నమై హీలియంగా మారే క్రమంలో పదార్థంలో కొంతభాగం అపారమైన శక్తిగా మారుతుంది. దీనిలో కొద్దిభాగం మన భూమి మీదకు చేరి జీవరాసుల మనుగడకు కారణం అవుతుంది. విశ్వం మొత్తం ఒక్కటే అదే “చలనంలోవున్న పదార్థం” లేదా శక్తిరూపం అనేది ఐన్‌స్టీన్ నిరూపించిన అంశం. విశ్వంలో ప్రతిదీ చలిస్తుంది. ఈ చలనం సాపేక్షమైనది. స్థలం, కాలంపై ఆధారపడి వుంటుంది. స్థలం కాలం ఒక దానితో ఒకటి పెనవేసుకున్న అంశాలని, వీటిని పరిశీలించే వ్యక్తి యొక్క చలనంపై ఆధారపడి వుంటాయని చెప్పిన శాస్త్రవేత్త. ఈ సిద్ధాంతం అంత సులభంగా అర్థం కానిదిగా అనిపిస్తుంది. కాని సాపేక్ష సిద్ధాంతంలో భౌతికవాద దృక్పథం వుంది. ఒక సంఘటనను వివరించాలంటే ఆ సంఘటన జరిగిన కాలం, స్థలంని పరిగణలోనికి తీసుకోవాలి.

$E = mc^2$ అనే సూత్రం ద్వారా పదార్థపు అణువులో నిక్షిప్తమైన అపారమైన శక్తి గురించి వివరిస్తుంది. విశ్వంలోని శక్తి అంతా ఒకటేనని, అది పదార్థం నాశనం అవడం ద్వారా వస్తున్న శక్తి అనేది తరువాత కాలాలలో జరిగిన పరిశోధనల వల్ల నిరూపితమయ్యాయి. ఈ సిద్ధాంతాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి మానవ సమాజంలో సైన్స్ ఆవిర్భావాన్ని రేఖా మాత్రంగా పరిశీలిద్దాం.



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**సైన్స్ ఆవిర్భావం :**

ఆదిమానవుడు వేటపై ఆధారపడి జీవించాడు. మానవుని తొలి ఆయుధం కర్ర, రాయి. జంతువులను వేటాడే క్రమంలో ఒక రాయి మరొకరాయి మీద పడినప్పుడు నిప్పు పుట్టింది. ఈ నిప్పు మానవ రూపాన్ని, వేటాడే ఆయుధాలను మార్చివేసింది. పచ్చిమాంసం నుండి కాల్చిన మాంసం రుచి, తేలికగా జీర్ణం, కోరపండ్లు అవసరం లేక పోవడం లాంటివి మానవ రూపాన్ని మార్చితే, నిప్పులో కరిగిన వివిధ పదార్థాలు గట్టిపడి పదునైన ఆయుధాలుగా తయారుచేసు కోవడానికి ఉపయోగపడ్డాయి. ఈ క్రమంలో తను తిన్న కాయలు, పండ్ల విత్తనాలు భూమిమీదపడి మొలకెత్తడాన్ని గమనించిన మానవుడు వ్యవసాయంవైపు మరలాడు. వ్యవసాయం చేసే క్రమంలో ఇనుము కనుగొన్నాడు. మానవుని శ్రమకు ఇనుము తోడయ్యింది. ఇనుప పనిముట్లతో అడవులను నరికి పొలాలుగా మార్చాడు. అప్పటి వరకు చెట్టును, పుట్టను, ప్రకృతిని ఆరాధించే స్థితినుండి విశాలమైన ప్రకృతి గురించి ఆలోచించడం ప్రారంభమయ్యింది. అలా ప్రకృతిని పరిశీలించడం నుండే ఇంకా సూటిగా చెప్పాలంటే మానవ సమాజ గమనంలో ప్రకృతిని పరిశీలిస్తూ, పరిశోధిస్తూ, తన సుఖవంతమైన జీవనానికను గుణంగా మార్చుకొంటూపోయే క్రమంలో ఆవిష్కరించు కొన్న మానవుల సమిష్టి ఆయుధమే సైన్స్.

**సైన్స్‌కి జీవం పోసిన కాలం :**

భూమి చుట్టూ గ్రహాలు తిరుగుతాయని భూ కేంద్ర సిద్ధాంతాన్ని కనుగొన్న టాలమీ చెప్పిన అంశాలు తప్పని నిరూపించి 14వ శతాబ్దంలో ఖగోళ శాస్త్రానికి కొత్త అంకురార్పణలు ప్రారంభమ య్యాయి. దీనికి సాంస్కృతిక పునరుజ్జీవనం తోడయ్యింది. సూర్య కేంద్ర సిద్ధాంతం, గెలిలియో టెలిస్కోప్, లినార్డ్‌బ్రూనో సజీవ దహనం మరింతగా సైన్స్ అభివృద్ధి చెందడానికి, నూతన ఆవిష్కరణలు రావడానికి ఉపయోగపడ్డాయి. వస్తువులకు చలనం సహజ లక్షణం. చలనంలో ఉన్న వస్తువు ఒక స్థితి నుండి మరొక స్థితికి మార్చ డానికి మాత్రమే శక్తి కావాలి అని నిరూపించింది సైన్స్. ప్రకృతిని, పదార్థంతో కలిపి చూడటం, భౌతికవాద దృక్పథంతో పరిశీలించడం ప్రారంభమయ్యింది. మానవ సమాజం అభివృద్ధిలో సైన్స్, సైన్స్ అభివృద్ధిలో మానవ సమాజం పెనవేసుకొన్న భాగాలుగా మారి పోయాయి.

**సైన్స్ ప్రయోగశాలల్లో మాత్రమే ఆవిష్కరించబడలేదు :**

వంటగదిలో ఆవిరి యంత్రాన్ని కనుగొన్నారు. ఇంటి అటకమీద విద్యుత్‌ని ఆవిష్కరించారు. స్నానాల గదిలో ఉత్ప్లవన సిద్ధాంతం కనుగొనబడింది. యాపిల్ పండు పరిశీలన ద్వారా విశ్వ గురుత్వాకర్షణ సిద్ధాంతం, గాలి బుడగల ద్వారా విమానయానం. మొక్కలు, నత్తగుల్లల పరిశీలన ద్వారా జీవ పరిణామ సిద్ధాంతం, చీకటి గదిలో కాంతికి కారణం నుండి X - కిరణాలు, ఎలాంటి శక్తిని ఇవ్వకుండా నిరంతరం కిరణాలు ఎలా ఉద్భవిస్తున్నాయో కనుగొన్న రేడియో ధార్మికత లాంటి ఎన్నో పరిశోధనలు ప్రయోగశాలల్లో కనుగొనబడ లేదు.

**ఐన్‌స్టీన్ పరిశోధనలు :**

1879 మార్చి 14న జర్మనీలో జన్మించాడు. పొటాషియం, టంగ్‌స్టన్ వంటి లోహాలపై కాంతి పడినప్పుడు పొటో ఎలక్ట్రికల్ ప్రభావంతో ఎలక్ట్రాన్‌లు ఉద్భవిస్తాయని, పదార్థం యొక్క ద్రవ్యరాశి, పొడవు, కాలం లాంటి ప్రాథమిక భౌతికరాసులు వేగం బట్టి మార తాయని, కాంతి ఫోటాన్ శకలాల రూపంలో ప్రయాణిస్తుందని నిరూపించారు. $E = mc^2$లో E అంటే శక్తి, c

# విద్యారంగ అభివృద్ధికోసం ఢిల్లీ మార్చ్




దేశం నలుమూలల నుండి వేలాది మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు ఢిల్లీ పురవీధుల్లో ఫిబ్రవరి 19న Save education - save nation నినాదంతో మార్చ్ చేశారు. Joint forum for movement on education (JEME) పేరుతో ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమంగా ఈ కార్యక్రమం జరిగింది. AIFUCTO, DUTA, FEDCUTA లాంటి సంఘాలు చేస్తున్న ఈ మార్చ్ లో STFI భాగస్వామి సంఘం. SFI, AISF, AIDSO, AISA లాంటి విద్యార్థి సంఘాలు మద్దతు గా పాల్గొన్నాయి. జాతీయ విద్యా పాలసీ జాప్యం, ప్రభుత్వ విద్యారంగ సంక్షోభం నేపథ్యంలో ఢిల్లీలో మండీ హౌస్ నుండి జంతర్ మంతర్ వరకు ర్యాలీ జరిగి పెద్ద బహిరంగ సభ తో ముగిసింది. ఈ బహిరంగ సభలో విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. నీలోత్పల్ బసు, బృందాకరత్ సందేశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం PMO మెమోరాండం సమర్పించారు.

**డిమాండ్స్ :**

1) పూర్తి నిధులతో KG నుండి PG వరకు ఉచిత విద్య అందించాలి.
2) ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి.
3) అలహాబాద్ హైకోర్టు తీర్పు (ప్రభుత్వం నుంచి జీతభత్యాలు తీసుకొంటున్న ప్రతిఒక్కరూ ఉద్యోగి, రాజకీయ నాయకుడు... తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి) దేశమంతా అమలు పరచాలి.
4) ప్రభుత్వ స్కూళ్ల విలీనం /మూసివేతను వెంటనే ఆపాలి.
5) ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వాలి.
6) GDPలో10% విద్యకు కేటాయించాలి.
7) నూతన పెన్షన్ స్కీము రద్దుచేయాలి. పాత పెన్షన్ స్కీము కొనసాగించాలి.
8) NEET లాంటి కేంద్రీకృత పరీక్షల్ని రద్దు చేయాలి.
9) నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లు-17 ఉపసంహరించుకోవాలి.
10) నాన్ టీచింగ్ లో పర్మినెంటు పోస్టులు మంజూరు చేయాలి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్. సాబ్జీ, ఎస్‌టిఎఫ్ఐ కార్యదర్శి అరుణ కుమారి, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శ్రీహరి, నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మస్తానయ్య, నవకోటేశ్వర రావు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రవేత్తేకాదు "భౌతికవాద" శాస్త్రవేత్త కూడా

అంటే కాంతి వేగం, m అంటే పదార్థం. విశ్వంలో పదార్థం వేగం పెరిగేకొద్దీ దానిశక్తి, పరిమాణమూ పెరుగుతాయి. దాని పరిమాణం పెరిగిపెరిగి కాంతిగా మారిపోతుంది. కాంతి, కాంతి వేగాన్ని మించి ప్రయాణించదు. ద్రవ్యరాశి, గురుత్వాకర్షణ అనేది స్థల కాలాలనుబట్టి నిర్ధారించాలి. భూమి మీద మనిషి బరువు 60 కి॥గ్రా॥. చంద్రుని మీద 10 కి॥ గ్రా॥. స్థలాన్నిబట్టి మనిషి బరువుని చెప్పాలి. ఒక వ్యక్తి 1 పైసా నాణెంతో 2 కి॥గ్రా॥ బియ్యం కొన్నాడు. ఎప్పుడు? 1920 సం॥లో. కాలం గురించి చెప్పకుండా ఒక సంఘటనను వివరించడం సమగ్రతను చేకూర్చదు. అందుకే స్థలం, కాలం ఒకదానికొకటి సాపేక్షం. సాపేక్ష సిద్ధాంతం ఆధారంగా తయారుచేయబడ్డ అణుబాంబు మానవ వినాశనాన్ని సూచించింది. సైన్స్ మానవాభివృద్ధికి దోహద పడాల్సింది ఇలా వినాశానానికి కారణం అవ్వడాన్ని గమనించి సైన్స్ శాంతికి మాత్రమే వినియోగించాలని ప్రపంచానికి సందేశాన్ని ఇచ్చిన గొప్ప మానవతావాది ఐన్‌స్టీన్.

**ప్రపంచ శాంతికి సైన్స్ :**

మానవుల సమిష్టి ఆయుధంగా తయారయిన సైన్స్ మానవులందరికి చేరువయితే ప్రపంచశాంతి సాధ్యమేకాని సైన్స్ ప్రజల నుండి పాలకవర్గాల చేతుల్లోకి వెళ్ళిపోయింది. పాలక వర్గాల ప్రయోజనాలను నెరవేర్చే సాధనంగా సైన్స్ మారిపోతుంది. పేటెంట్ల బందీఖానాలలో ఇరుక్కుపోయింది. తన సామ్రాజ్యవాద కాంక్షకు అడ్డు వచ్చే దేశాలపై ఉగ్రవాద వ్యతిరేక పోరాటం పేరుతో యుద్ధాలు చేసి లొంగదీసుకొనే కుయుక్తులు జరుగుతున్నాయి

మన దేశంలో మరొక ప్రత్యేక పరిణామం ఏమంటే సైన్స్ పేరుతో సూడో సైన్స్‌ను ప్రచారం చెయ్యడం. దేశాధినేతలు, శాస్త్రవేత్తలను తయారుచేసే యూనివర్శిటీల అధిపతులు, ఇలాంటి సూడో సైన్స్‌ను అవలీలగా, నిజం అని నమ్మేటట్లు ప్రచారం చేస్తున్నారు. ఆశ్చర్యకరమైన అంశం ఏమంటే సైన్స్ కాంగ్రెస్‌లో శాస్త్రీయసైన్స్ గురించి చర్చించకుండా, సూడో సైన్స్ గురించి చర్చించడం ఎవరి ప్రయోజనం ఆశించి జరుగు తున్నాయో తెలుసుకోవాలి.

"సైన్స్‌లో పుట్టి, సైన్స్‌లో పెరుగుతూ, సైన్స్‌కు దూరం అవుతున్నదీ నేటి తరం" అని చెబుతున్న సైన్స్ చరిత్రకారుల మాటలు వాస్తవం కాకుండా వుంటే ఎంత బాగుండు. సైన్స్ ప్రపంచశాంతికోసం, సైన్స్ ప్రజలకోసం, సైన్స్ ప్రగతికోసం వినియోగించేటట్లు చేయడం ద్వారా ఐన్‌స్టీన్ శాంతి సందేశాన్ని అమలు చేయగలం.

# సమవృద్ధితోనే మనుగడ

- కె. అంజన 9490099025

మహిళలు అనాదిగా చిన్నచూపుకు, అసమానతలు- వివక్షలకు గురౌతూనే వున్నారు. ఇవాళ్టికీ వాటి నుంచి బైటపడేందుకు, సమాన అవకాశాలు పొందేందుకు మహిళలు పోరాటాలకు, పాదయాత్రలకు, గౌరవ యాత్రలకు, మానవ హారాలకు నడుం బిగించాల్సి వస్తోంది. అమ్మ కడుపున పడిన దగ్గర నుంచి ఆఖరి యాత్ర వరకు అన్నిటి కోసం ఆరాటపడాల్సి వస్తోంది. అన్నిటా సమాన హక్కులు, గౌరవం కోసం ఉద్యమించాల్సి వస్తోంది. మార్చి 8న జరుపుకోబోయే మహిళా దినోత్సవ నినాదం కూడా అదే. అన్ని సామాజిక వ్యవస్థల్లోనూ మహిళలకు సమాన స్థానం ఇవ్వాలన్నది ఈ ఏడాది ఉమెన్స్ డే థీమ్. సాగులో, రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, జనాభాలో, సహజ వనరుల పంపకంలో అన్నిట్లో సమంగా వుండాలి. సమ వృద్ధితోనే మానవ మనుగడ అన్న కీలకాంశాన్ని గుర్తించి ఆచరించగలిగితేనే ఈ ఏటి నినాదానికి సార్థకత. బాల్యం నుంచి ఈ కీలకాంశాన్ని తరగతి గదుల్లో బోధిస్తేనే దానికి ఫలితం వుంటుంది.

**లెక్కకు రాని మహిళా శ్రమ శక్తి**

శ్రామిక శక్తిలో పురుషుల భాగస్వామ్యం రేటు 73 శాతం వుంటే మహిళలది 25.8 శాతంగా వుందని లేబర్ బ్యూరో చెప్తోంది. 'అదేంటి? బయట పని చేసేది ఇంత కొద్ది మందేనా?' అనిపించక మానదు. అయితే ఆడవారి పని ఎక్కువ శాతం లెక్క లోకి రాదు. ఇంటి పని కింద పడిపోతుంది. జిడిపి లోనూ వీరి శ్రమ గణనకు రావడం లేదు. పైగా చాలీచాలని ఆదాయాల కారణంగా ఆకలి, పౌష్టికాహార లోపం మహిళలను వెంటాడుతోంది. ఆకలి మరణాలూ సంభవిస్తున్నాయి. ప్రజలకు కనీస అవసరాలను ఏర్పరచలేని ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే ఇవన్నీ చోటుచేసుకుంటున్నాయి. సంక్షేమ పథకాల కేటాయింపుల్లో కోత వల్ల మధ్యాహ్న భోజన పథకం, పౌష్టికాహారాన్ని అందించే ఐసిడిఎస్ పథకాలకు మంగళం పాడే ఆలోచనల వల్ల చిన్నారులకు నష్టం జరుగుతోంది. అంటే ఓ వైపు నిర్లక్ష్యం మరో వైపు నిరాకరణ. దాంతో మహిళలు నష్టపోతున్నారు.

**సాగులో స్థానం!**

వ్యవసాయంలో ఆడవాళ్లదే సింహ భాగం. ఆక్స్‌ఫామ్ నివేదిక (2013) గణాంకాలు చెప్పున్నదదే. దీని ప్రకారం సాగులో 80 శాతం మహిళలే చేస్తున్నారు. అయినప్పటికీ కేవలం 13 శాతం భూమి మాత్రమే వారి చేతిలో వుంది. మేరీలాండ్ యూనివర్సిటీ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సిఎఇఆర్, 2018) విడుదల చేసిన అంకెలు కూడా ఆశ్చర్యపరుస్తున్నాయి. భారత్‌లో వ్యవసాయ పనుల్లో 42 శాతం మంది మహిళలు వున్నప్పటికీ 2 శాతం సాగుభూమి మాత్రమే వారి ఆధీనంలో వుంది అన్నది ఆ గణాంకాలు తెలియచేస్తున్న నిష్టుర సత్యం. అంటే వ్యవసాయం చేస్తున్న మహిళలకు ఎలాంటి గుర్తింపూ లేదు. పైగా గ్రామీణ రుణాలు, ఆస్తులు, సాంకేతిక పరిజ్ఞానం, సాగు నీరు, పెన్షన్, ఉత్పాదకాలు వంటివేవీ వారికి అందుబాటులో లేవు. వ్యవసాయదారుగా, వ్యవసాయ కార్మికురాలిగా అధికారిక గుర్తింపు లేకపోవడమే దీనంతటికీ కీలక కారణం.

ప్రజాప్రతినిధులుగా రాజకీయాల్లో అంతంత మాత్రమే పురుషాధిక్య రాజకీయ రంగంలో మహిళల హవా స్వల్పంగా వుంది. గెలుపు గుర్రాలకే టికెట్ల పేరిట పురుషులకే అత్యధిక స్థానాల కేటాయింపులు చేస్తుంటాయి పాలక పార్టీలు. ఒకవేళ మహిళలకు స్థానం ఇచ్చినా వారసత్వ రాజకీయాలు, సానుభూతి రాజకీయాలే కీలకంగా వున్నాయి. దేశం లోని మొత్తం జనాభాలో 49 శాతం మహిళలే...అయినప్పటికీ రాజకీయల్లో వారి భాగస్వామ్యం మాత్రం బహు స్వలంగా వుందని 2018 ఆర్థిక సర్వే చెప్తోంది. 2017 లోక్‌సభ సర్వే నివేదిక ప్రకారం 542 ఎంపీలలో 64 మంది మాత్రమే మహిళలు. 245 మంది రాజ్యసభ సభ్యులకు గాను 27 మంది మాత్రమే మహిళలు. 2016 అక్టోబర్ నాటికి దేశవ్యాప్తంగా 4118 మంది ఎమ్మెల్యేలుండగా వారిలో 9 శాతం మాత్రమే మహిళలు. అవినీతి, హింస, ధన ప్రవాహం రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించడం కూడా దీనికి ప్రధాన కారణాలు. అన్నిటినీ మించి పురుషాధిక్య భావజాలం ఈ ధోరణికి కారణంగా వుంది.

**వేతనాల్లో అసమానతలు**

స్త్రీ పురుషులిద్దరూ ఒకే పని చేసినప్పటికీ వారికి అందే కూలీ ఒకలా వుండదు. మగవారికి ఎక్కువ ఆడవారికి తక్కువ అందుతుంది. వ్యవసాయ కూలీల్లో ఇది చాలా స్పష్టంగా తెలుస్తుంది. మట్టి తవ్వే పని చేసిన మగ వాళ్లకు రోజుకు రూ.300 ఇస్తారు. అదే పని చేసిన ఆడవాళ్లకు రూ.150 చేతిలో పెడ్తారు. ఇక మెట్ట సాగు సంగతి సరే సరి. వేరుశనగ చేలో కలుపు పని, మామిడి కాయ కోత పనిలో మగ వారికి రూ.200 ఇస్తూ...అదే పని చేసిన ఆడవారికి అందులో సగం (రూ.100) చేతిలో పెడతారు. అసంఘటిత రంగాల్లో స్త్రీపురుషులకు సమాన వేతనం అందని ద్రాక్షగానే చెప్పుకోవచ్చు. భవన నిర్మాణంలో ఈ వ్యత్యాసం కొట్టొచ్చినట్టు తెలుస్తుంది. ఇటుకలు మోయడం, కంకర కలపడం, కంకర మోయడం వంటి పనులు చేసిన మగ వాళ్లకు రూ.600, ఆడవాళ్లకు రూ.500 ఇస్తారు. జిన్నింగ్ మిల్లులు, పొగాకు గ్రేడింగ్...వంటి చోట్ల కూడా తేడా కనిపిస్తుంది. ఇకపోతే ఉద్యోగ, కార్మిక రంగాల్లోనూ ఈ ధోరణి వుంది. సగటున ఆడవాళ్లకు 34 శాతం తక్కువ వేతనం అందుతోందని ఇటీవలి (2018-19) ఐఎల్ఒ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) వివరాలు తెల్పుతున్నాయి. సమాజంలో జరుగుతున్న అంశాలను ప్రజలకు అప్పటికప్పుడు అందించడంలో ముందుండే పత్రికారంగమూ ఇందుకు

మినహాయింపు కాదు. మహిళా సంపాదకులను వేళ్ల మీద లెక్కించవచ్చు. కింది స్థాయిల్లోనూ పురుషులదే హవా. రంగుల ప్రపంచంగా వెలిగిపోయే సినీ రంగం లోనూ ఇదే పరిస్థితి. కాకపోతే పారితోషికంలో తేడా రూ.కోట్లలో వుంటుంది.

**'సమ'రం..**

సమాన వేతనాలు, హక్కులు, అవకాశాల కోసం మహిళా పోరాటాలు సాగుతూనే వున్నాయి. హాలీవుడ్‌లో పారితోషిక అసమానతలకు సంబంధించ జెన్నిఫర్ లారెన్స్, మిచెల్లీ విలియమ్స్ వంటి వారు ఈ విషయమై గళం విప్పడం చూస్తున్నాం. బాలీవుడ్‌లో దీపికా పదుకొనే, ప్రియాంకా చోప్రా, కంగనా రనౌత్ వంటి వారు సందర్భం వచ్చినప్పుడు వెల్లడిస్తూనే వున్నారు.

అలాగే సమాజాన్ని పట్టి పీడిస్తున్న, తమకు తమ బిడ్డలకు అందాల్సిన అవకాశాలను స్వాహా చేస్తున్న మద్యాన్ని నిషేధించాలని కోరుతూ ఇటీవల కర్నాటక మహిళలు చేసిన పాదయాత్ర తమకు, తమ పిల్లలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి వెల్లడించింది. 'మద్యం రక్కసి మా పిల్లల నోటి కాడ కూడు లాగేస్తోంది. మా చిన్నారుల ఆరోగ్యానికి-చదువుకు-భవితకు ఖర్చు చేయాల్సిన డబ్బును మింగేస్తోంది. ఆ రాక్షసిని తరిమేస్తారా లేదా?' అంటూ వేలాది మంది మహిళలు ఉద్యమించారు కర్నాటకలో. మద్య నిషేధం కోరుతూ చిత్రదుర్గ నుంచి మొదలెట్టి 12 రోజుల పాటు పాదయాత్ర చేశారు. మద్యానికి వ్యతిరేకంగా తాము చేపట్టిన మార్చ్‌ని జనవరి 30 గాంధీ వర్ధంతి నాడు బెంగళూరులో ముగించారు. ఈ పాదయాత్రలో 3 వేల మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. మొత్తంమీద 210 కిమీ నడిచారు. మద్యాన్ని తమ నివాస ప్రాంతాల నుంచే కాదు. ఏకంగా రాష్ట్రం నుంచే నిషేధించాలన్నది వారి డిమాండు.

ఆకలి, అత్యాచారాలు లేని సమాజం, ఉపాధి కల్పించే సమాజం మాకు కావాలి' అంటూ గతేడాది సెప్టెంబర్ నాల్గవ తేదీన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకత్వంలో వేలాది మంది మహిళలతో ఢిల్లీలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో శ్రామిక మహిళలు, ఉద్యోగినులు, విద్యార్థులు, గృహిణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశ నలు మూలల నుంచి వచ్చిన మహిళలు చేసిన డిమాండ్లతో రాజధాని వీధులు దద్దరిల్లాయి.

'మీటూ' ఉద్యమం దేశాన్ని కుదిపివేసిందనుకోవచ్చు. హాలీవుడ్ ప్రొడ్యూసర్ హార్వే వీన్‌స్టీన్‌పై వచ్చిన ఆరోపణలతో ప్రారంభమైన 'మీటూ' ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా స్పందన వచ్చింది. హాలీవుడ్ సెలబ్రిటీలతో మొదలైన ఈ ఉద్యమం బాలీవుడ్‌ను చేరుకొని, టాలీవుడ్‌ను, కోలీవుడ్‌ను కలుపుకొని సామాన్యులనూ చేరింది. లైంగిక వేధింపులపై ఒక్కొక్కరుగా నటీమణులు, సెలబ్రిటీలు గళమెత్తారు. తనూశ్రీ దత్తా, చిన్మయి శ్రీపాద సంచలన ఆరోపణల తర్వాత ఒక్కొక్కరూ ముందుకొచ్చారు. బాలీవుడ్ నటి కంగనారనౌత్, దక్షిణాది నటి ఆషా శైనీ తదితరులు తాము లైంగికంగా వేధింపులకు గురయ్యానని గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో ఈ అంశం సినిమా రంగంతో పాటు జర్నలిజం, రాజకీయ, కార్పొరేట్, బ్యాంకింగ్ రంగాన్ని కూడా కుదిపేస్తోంది.

ఆలయ ప్రవేశంలో సమాన హక్కులు కోరుతూ జనవరి 1న కేరళలో చోటు చేసుకున్నదే 'మహిళా కుడ్యం'. మహిళా సమానత్వం అనే ప్రాథమిక భావనను, హక్కును సమున్నతంగా నిలబెట్టాలన్న భావనకు సంకేతంగా దృఢమైన మహిళా కుడ్యాన్ని నిర్మించారు. 620 కిమీ పొడవున 75 లక్షల మంది మహిళలతో ఏర్పడిన మానవ హారం చారిత్రాత్మకమైనది. అసమాన పరిస్థితులను సవాల్ చేయాలనీ, మార్పులని కోరుకునే ప్రగతిశీలులు నిర్వహించిన ఈ కుడ్యం భవిష్యత్తులో ఉపయోగపడే ఎన్నో ముఖ్యమైన అనుభవాలను, పాఠాలను అందించింది. మొత్తం 172 సంఘాలు, సంస్థలు కలిసి దీన్ని నిర్వహించాయి. వివిధ రంగాలకు చెందిన కార్మిక, ఉద్యోగ సంఘాలు కూడా ప్రచారంలో భాగస్వాములయ్యారు. మహిళా మేధావులు, కవులు, కళాకారులు, లాయర్లు, డాక్టర్లు ఇలా విభిన్నమైన సెక్షన్ల నుంచి మహిళా కుడ్యం నిర్మాణంలో పాలుపంచుకున్నారు. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వ మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎన్నో సంఘాలు, ఎందరో వ్యక్తులు, అతి ముఖ్యంగా మహిళల సామూహిక కృషి ఫలితంగా విజయవంతమైంది.

అత్యాచారం చేసిన వాడు, అన్యాయానికి కారణమైనవాడు సమాజంలో రొమ్ము విరుచుకుని తిరుగుతుంటే 'ఇదెక్కడి న్యాయం?' అని అడగక పోగా ఆగమైన ఆడవాళ్లనే వేలెత్తి చూపించే సమాజం మనది. ఇంక ఎంత మాత్రం ఇది సహించం. మాకు జరిగిన అన్యాయాన్ని అందరి ముందూ చెప్తాం. మా ప్రమేయం లేకుండా జరిగిన తప్పిదానికి 'కళంకిత' పేరుతో మమ్మల్ని నీచంగా చూడొద్దు. ఆ మచ్చ అఘాయిత్యం చేసిన వాడి పైన వెయ్యాలి. మా మీద కాదు. మాకు న్యాయం చెయ్యమని అడుగుతాం. పోరాడతాం' అంటూ అత్యాచార బాధితులంతా కలిసి చేపట్టినదే 'డిగ్నిటీ మార్చ్'. 24 రాష్ట్రాలకు చెందిన 15,000 మంది ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. 10,000 కిమీ దూరం సాగిన ఈ యాత్రను 'రాష్ట్రీయ గరిమ అభియాన్' గత నెల 22వ తేదీన నిర్వహించింది. 5 వేల మంది 'మేం అత్యాచార బాధితులం' అని బహిరంగంగా చెప్పుకుని న్యాయం కోరుతూ మార్చ్ చేయడం దేశంలోనే తొలిసారి.

సమానత్వం కోసం మహిళలు చేస్తున్న పోరాటాలు ఇవే కాదు. ఎన్నో వున్నాయి. సాగు లోనే కాదు సమరం లోనూ మహిళలది సింహ భాగమే. గత నవంబర్‌లో, ఈ ఫిబ్రవరిలో దేశ రాజధానిలో జరిగిన రైతు మహా పాదయాత్రలలో వారు అగ్ర భాగాన నిల్చారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి పాదయాత్రలో పాల్గొన్న చంద్రావతి, మంజు, రామ్‌రతీ దేవి, సుమిత్రా దేవి వంటి వారంతా తమకు జరిగిన పంట నష్టానికి పరిహారం వంటి అంశాలతో పాటు స్థిరమైన ఆదాయాలను డిమాండ్ చేశారు. అప్పుడే తమ కుటుంబాలు మనగలవన్న దీమా వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక పాదయాత్రకు దారి పొడవునా లభించిన ప్రజా మద్దతును గమనించిన ఏలికలకు దిగి రాక తప్పలేదు. రాతపూర్వక హామీలు ఇవ్వకా తప్పలేదు. ఈ ఉద్యమాల స్ఫూర్తితో అన్ని రంగాల్లోనూ సమ స్థానాన్ని, అవకాశాను పొందేందుకు మహిళలు సమరాంగణానికి ఉరకడమే తరువాయి.

# ప్రశ్నోత్తరాలు




నిర్వహణ:టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com


**ప్రశ్న :** సమైకాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నవారికి ఇచ్చిన సంపాదిత సెలవు ఎప్పటిలోపు వాడుకోవాలి? ఉద్యోగ విరమణ వరకు వాడుకోకపోతే నగదుగా మార్చు కోవచ్చునా? ఎస్.ఆర్.లో ఏ విధంగా నమోదు చేయాలి?

**– పి.వి.కె. శర్మ, మైదుకూరు**

**జవాబు :** మెమో నం.3957/సర్వీసెస్–II/ఎ.1/2015 విద్య; తేది.23.01.2019 ప్రకారం ఈ సంపాదిత సెలవును సర్వీసులో ఉన్నంతవరకు ఎప్పుడైనా వాడుకోవచ్చు. నగదుగా మార్చుకొనే అవకాశం లేదు. సంపాదిత సెలవు ఖాతాలో అదనంగా ప్లస్‌గా ఆ రోజులను చూపించాలి.

**ప్రశ్న :** స్పెషల్ టీచర్ల సర్వీసు కాలానికి ఇచ్చిన నోషనల్ ఇంక్రిమెంట్లు ఆర్థిక లాభం ఎప్పటినుండి వర్తిస్తుంది? ఎన్ని ఇంక్రిమెంట్లు వస్తాయి?

**– పి.వి.నాయుడు, చిత్తూరు**

**జవాబు :** రూ.398/–ల వేతనంపై 1983–96 మధ్య కాలంలో నియమించిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు జిఓ యంఎస్ నం.28 విద్య; తేది.01.03. 2019 ప్రకారం ఆర్థిక లాభం ఏమీ వర్తించదు. నోషనల్ ఇంక్రిమెంట్లు లెక్కించి పెన్షన్‌కు మాత్రమే వర్తింప చేస్తారు. సర్వీసులో చేరిన దగ్గరనుండి లెక్కింపు చూసుకోవాలి.

**ప్రశ్న :** ఈ సంవత్సరం పిఎఫ్ వడ్డీ రేటు ఎంత?

**– నాగమణి, ప్రకాశం**

**జవాబు :** 30.09.2018 వరకు 7.6 శాతంగా కొనసాగు తుందని 1.10.2018 నుండి 31.12.2018 వరకు 8 శాతంగా వడ్డీరేటు ఉంటుందని జిఓ యంఎస్ నం.19 ఆర్థిక; తేది.13.02.2019 ద్వారా పేర్కొ నడం జరిగింది.

**ప్రశ్న :** నేను ఒక ఎయిడెడ్ పాఠశాలలో గ్రేడ్–2 హిందీ పండిట్‌గా పనిచేయుచున్నాను. నాకు 18 సం॥లు స్కేలు మంజూరు చేయాలంటే ఎస్ఓటి పాస్‌కావాలని అంటున్నారు. వాస్తవమేనా? **– పి.శ్రీమణి, కృష్ణా జిల్లా**

**జవాబు :** అవసరం లేదు. 18 సం॥లకు ప్రత్యేకంగా స్కేలు లేదు. 12 సం॥ల స్కేలులోనే ఒక ఇంక్రిమెంట్ ఇస్తారు. మీకు 12 సం॥లు మంజూరు చేసారు. కాబట్టి 18 సం॥లకు ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి.

**ప్రశ్న :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటిగా పని చేస్తున్న ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసే అధికారం ఎవరికి వుంది? సస్పెన్షన్ అక్రమమైతే ఏమి చేయాలి.?

**– సిహెచ్.వెంకటరెడ్డి, ప॥గో॥**

**జవాబు :** ఎస్‌జిటిని సస్పెండ్ చేసే అధికారం నియామక అధికారి అయిన జిల్లా విద్యాశాఖాధికారికి కలదు. సస్పెన్షన్ అక్రమమైతే పై అధికారులకు అప్పీలు చేయవచ్చు. లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.

**ప్రశ్న :** మా మండలంలోని ఒక ఉపాధ్యాయిని వివాహ అడ్వాన్స్ తీసుకోవాలంటే బిల్లు ఎలా చేయాలి.

**– ఎ.శివసాయి, రాపూరు**

**జవాబు :** వివాహ అడ్వాన్స్ బడ్జెట్‌తో ముడిపడి వున్నది. బడ్జెట్ ఉపాధ్యాయులకు కేటాయించకపోవటం వలన అడ్వాన్స్ తీసుకోవడం సాధ్యపడుటలేదు. అవకాశం వుంటే సిఎఫ్ఎంఎస్‌లో బిల్లు చేయవచ్చు. ఈ విషయం పై ఇటీవల పిఆర్‌సి కమిటీతో జరిగిన చర్చలలో ఇలాంటి అడ్వాన్స్‌లకు బడ్జెట్ కేటాయించటం లేదు. కాబట్టి రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయాలని యుటియఫ్ తరపున ప్రాతినిధ్యం చేశాము.

**ప్రశ్న :** స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే ఎన్ని సం॥లు సర్వీసు వెయిటేజ్ ఇస్తారు. .నాకు ఇంకా రెండు సం॥ల సర్వీసు మాత్రమే ఉన్నది. **– పి.సీతారామయ్య, నెల్లూరు**

**జవాబు :** స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సందర్భంలో ఇంకా మిగిలిఉన్న సర్వీసును 5 సం॥లకు మించకుండా సర్వీస్ వెయిటేజీ ఇస్తారు. మీకు 2 సం॥ల సర్వీస్ మాత్రమే ఉన్నది కాబట్టి మీకు 2 సం॥ల వెయిటేజీ వస్తుంది.

**ప్రశ్న :** ఎన్నికల విధులు ఉపాధ్యాయులకు కేటాయించవచ్చా?

**– శ్రీరామమూర్తి, విజయవాడ**

**జవాబు :** విద్యాహక్కు చట్టం ప్రకారం సెన్సెస్ మరియు ఎన్నికల విధులు ఉపాధ్యాయులకు కేటాయించవచ్చు.

**ప్రశ్న :** చైల్డ్‌కేర్ సెలవుకు సఫిక్స్, ప్రిఫిక్స్ ఇవ్వవచ్చా?

**– బి.కల్యాణి, విశాఖపట్నం**

**జవాబు :** చైల్డ్‌కేర్ లీవు మంజూరు చేస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్త ర్వులు జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక; తేది.06.07. 2016నందు "The leave is to be treated like Earned Leave and sanctioned as such"అని వున్నది. కాబట్టి సంపాదిత సెలవు మాదిరిగానే సఫిక్స్ లేదా ప్రిఫిక్స్ వర్తిస్తుంది.

**ప్రశ్న :** మధ్యంతరభృతి ఫ్యామిలీ పెన్షనర్లు కూడా వర్తిస్తుంది?

**– పి.నరసింహామూర్తి, శ్రీకాకుళం**

**జవాబు :** వర్తిస్తుంది.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### యుటిఎఫ్ అధ్యయన తరగతులు



యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించడమైనది.

శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు వ్యవహరించారు తరగతులను రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిస్తూ యుటిఎఫ్ ఉద్యమ సంఘం అని, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ కలిగిన కార్యకర్తగా తయారవ్వాలని పిలుపిచ్చారు. యుటిఎఫ్, ఏపిటిఎఫ్, ఎస్‌టియు సంఘాల ఉమ్మడి అభ్యర్థిని రఘువర్మ ఈ సందర్భంగా పరిచయం చేయడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థి రఘు వర్మ మాట్లాడుతూ ఉద్యమ అభ్యర్థిగా ఉంటానని సమస్యల పరిష్కారం కృషి చేస్తానని నా విజయానికి మీరు అందరూ సహకరించాలని కోరారు.


శిక్షణ తరగతులు మొదటి అంశం ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వ విధానాలు పరిష్కారం అనే అంశం పైన విద్యా వికాస వేదిక రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు వివరించారు. సరళీకరణ విధానాల వలన విద్యారంగంలో ప్రైవేటీకరణ పెరిగి అన్ని దానాలలో విద్యాదానం గొప్ప అనే నానుడి నుంచి విద్యను కొనుక్కునే విధానం వచ్చిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్లో విద్యుత్ కేటాయింపులు తగ్గించుకుంటూ విద్యా రంగం నుంచి ప్రభుత్వాలు క్రమక్రమంగా తప్పుకుంటున్నా యని. ప్రజలను చైతన్య పరచడం ద్వారా ప్రభుత్వ విధానాలలో మార్పులు తీసుకురా వచ్చునని తెలియజేశారు.

ఇన్-కం-టాక్స్ 10 ఈ ఫైలింగ్ విధానాలపై ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఎల్ వాసుదేవ రావు వివరించారు. ఈ సంవత్సరం టాక్స్ చెల్లింపులో పలు ఉపాధ్యాయుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అనంతరం ఉద్యోగుల జీతాలు సీఎఫ్ఎంఎస్ విధానము అనే అంశం పైన ఎస్.టి.ఓ తులసిరావు బోధించారు. జీతాలు బిల్లు తయారు చేయడం సబ్మిట్ చేయడం సి.ఎఫ్.ఎం.ఎస్. విధానంలో కంప్లైంట్ రిజిస్టర్ చేయడం తదితర అంశాలపై బోధించారు.

జడ్పీ పి ఎఫ్, ఏపిజిఎల్ఐఎస్, మెడికల్ రీఎంబర్స్మెంట్, తదితర అన్ని రకాల క్లయిమ్ ఫామ్, అంశాలపై రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ కిషోర్ కుమార్ బోధించారు అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి మోహన్ రావు భవిష్యత్ కర్తవ్యాలు వివరించారు.

## విజయనగరం జిల్లా

### మహిళా టీచర్ల చైతన్యమే ఈ సమాజాన్ని మారుస్తుంది




**బొబ్బిలి :** విజయనగరం జిల్లా యుటియఫ్ కమిటీ ఆధ్వర్యంలో బొబ్బిలి సంస్థానం హైస్కూలు, ఏ.వి.హాలులో మహిళా టీచర్ల జిల్లా సదస్సు జిల్లా సహాధ్యక్షులు జి.పార్వతి అధ్యక్షతన జరిగింది. సదస్సులో ప్రధానవక్తగా యుటియఫ్ మహిళా టీచర్ల విభాగం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యా రంగంలో 45 శాతంగా మహిళలుగా ఉన్నామని మనమంతా సమస్యల పరిష్కారంకోసం జరిగే ఉద్యమాలలోనికి సామాజిక కార్య క్రమాలలోనికి చొరవ పెంచితే సమాజమంలో మంచి మార్పులు వస్తాయని పిలుపునిచ్చారు. ప్రపంచంలో, దేశంలో, సమాజంలో లింగ అసమానత పెద్ద అవరోధంగా ఉందని అన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ యుటియఫ్ మహిళా టీచర్ల భాగస్వామ్యం పెంచడానికి, చైతన్యం పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని, పాఠశాలల్లో మహిళా టీచర్లు విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలపై ప్రభుత్వంతో, అధికారులతో ప్రాతినిధ్యాలు పెంచుతామని అన్నారు.

మార్చి 8న మహిళల హక్కుల దినాన్ని అన్ని మండల కేంద్రాలలో జరిపేదానికి కృషి చేయాలని జిల్లా కన్వీనర్ రాధాభవాని, జి.నిర్మల, జ్యోతి, శ్రీదేవి, మాధవీలత, పద్మావతి తదితరులు అన్నారు.

విద్య, మహిళా, సామాజిక సమస్యలపై 20రకాల తీర్మానాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజామణి ప్రవేశపెట్టారు.

అనంతరం విద్య, సామాజిక అంశాలలో విశేషమైన కృషి చేసిన 6గురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. భాగ్యలక్ష్మి, ఇ.దేవి, కె.రాజేశ్వరి, పద్మావతి, ఉదయ్‌లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రామభద్రపురం ఎస్ఆర్ఎన్‌సి స్కూలు, ఇంగిలాపల్లి స్కూలు, గిరిజన సంక్షేమ బొబ్బిలి బాలికలకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు పి.మధు సూధన రావు, కోశాధికారి ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్న కుమార్, వై.స్వామినాయుడు, సిహెచ్.భాస్కర్, ప్రసాదరావు, విజయ్ కుమార్, కృపానందం, శివవర్మ, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### విద్యా సదస్సుకు అనూహ్య స్పందన



**కావలి :** ప్రాంతీయ మండలాల (బోగోలు, కొండాపురం, జలదంకి, కావలి రూరల్, కావలి పట్టణం) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24న జరిగిన విద్యా సదస్సుకు 100మందికిపైగా యుటియఫ్ కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర కౌన్సిలర్ చలపతి శర్మ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. సభకు జిల్లా కార్యదర్శి పి. మాధవ అధ్యక్షత వహించి మాట్లాడుతూ యుటియఫ్ దినదినాభివృద్ధికి పాటుబడిన త్యాగమూర్తులను స్మరించారు. యుటియఫ్ సిద్ధాంతాలు, భావజాలం, కార్యకర్తల అంకితభావం, ఆదర్శ నాయకత్వం వల్లరాజకీయపార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవగల్గుతున్నామని వ్యాఖ్యానించారు.

ముఖ్య అతిథి యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి మాట్లాడుతూ లోపభూయిష్టమైన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులలేమితో ప్రభుత్వ పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల శాసన మండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విధానాలు – విద్యారంగంపై ప్రభావాలు అనే అంశంపై మాట్లాడారు. బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధుల కేటాయింపు వల్ల ప్రభుత్వ విద్య కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం 27శాతం కేటాయిస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం 11.6 నుండి 13.20శాతం వరకు కేటాయించడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న 24000 టీచరు పోస్టులు డిఎస్సి 2018లో చూపక పోవడం శోచనీయమన్నారు. బడుగు వర్గాల ప్రయోజనార్థం వెంటనే అర్హతగల ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.


కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిళ్ళ వల్ల భావిభారత పౌరులు డయాబెటిస్ బారిన పడుతున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యా సదస్సుకు సహాయ సహకారాలు అందించిన త్రిపుర కన్స్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరగతి నాలుగు గదుల్లో నిర్మిత మవుతుందని పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి వారి భవిష్యత్తులకు బంగారు బాటలు వేయించడంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర వహించాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్నం భోజనం అనంతరం పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం విద్యారంగం ప్రస్తుత పరిస్థితులు – ప్రత్యామ్నాయాలు అనే విషయంపై సుదీర్ఘంగా చేసిన ఉపన్యాసం ఆద్యంతం ఆకట్టుకుంది. కామన్ పాఠశాల వ్యవస్థను తీసుకు రావల్సిన ఆవశ్యకతను గూర్చి విపులంగా వివరించారు. రాబోయే ఎలక్షన్ మ్యానిఫెస్టోలో వివిధ రాజకీయపార్టీలు బడ్జెట్లో 20శాతంకు తగ్గకుండా నిధులు కేటాయించే విధంగా ప్రజలు, ఉద్యోగులు ఒత్తిడి తీసుకురావల్సిన అవసరాన్ని ఒక్కానించారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి వ్యవస్థ మోడరైజేషన్ వైపు పరుగులు తీస్తున్నా రాష్ట్రంలో ప్రభుత్వ బడులు అట్లాగే మిగిలి బలహీన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషనే నమ్ముకొని చైనా, జపాన్‌లు ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. ఇంగ్లీష్ మీడియం వల్ల భారత దేశంలో విద్యావ్యవస్థ నాశనమైందని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బ్రిటీష్ యూనివర్సిటీ తేల్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అర్బన్ ఎడ్యుకేషన్‌ను ప్రైవేట్‌పరం చేయాలనే కుట్రలను ప్రభుత్వాలు ఇకనైనా మానుకోవాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను గాడిన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని వివరించారు. జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. పార్వతీశం బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించబడ్డాయి. పారిశ్రామిక వేత్త పసుపులేటి సుధాకర్‌ను, యుటియఫ్ నెల్లూరు జిల్లా భవన నిర్మాణానికి 1,01,116 విరాళంగా ఇచ్చిన కొండాపురం మండల ఉపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సహాధ్యక్షుడు పి.చెన్నకిష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.ఆర్.యం. లక్ష్మి విద్యా సదస్సు సమన్వకర్త టి.లూర్దురాజు జె.వి.వి. నాయకులు రమణయ్య, బోగోలు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనంద్, మాధవ, కొండాపురం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.వి.రామారావు, వి. మాధవ జలదంకి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజేంద్ర వెంకటేశ్వర్లు, కావలి రూరల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తిరుమల, వెంకటేశ్వర్లు, కావలి పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమణారెడ్డి, బ్రహ్మారెడ్డి, సిపిఎస్ నాయకులు కె.వి.రమణ, పి.యన్.అనిల్, సిహెచ్.సురేష్, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### స్పష్టతలేని నోషనల్ ఇంక్రిమెంట్ల ఉత్తర్వులు



**పలమనేరు :** రూ.398/–లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన జిఓ 28 అస్పష్టంగా వుందని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యన్.సోమ చంద్రారంరెడ్డి విమర్శించారు. పలమనేరులోని బాలికోన్నత పాఠశాల

ఆవరణంలో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి. రమణ, జిల్లా కార్యదర్శులు సి.పి.ప్రకాష్, పి.సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జయచంద్రయ్య, దాయానందుడు, గురుమూర్తి, పాపయ్య, నాగభూషణం, శశికుమార్, ధర్మేంద్ర, షణ్ముగం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సిపిఎస్ రద్దు చేస్తూ కేబినేట్ తీర్మానించాలి



653, 654, 655 జిఓలు రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 17న ముఖ్య నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతమాత్రం వృద్దాప్యంలో భరోసా కల్పించే విధంగా లేదని ఈ సిపిఎస్ రద్దు చేయాలని ఎన్నో ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వుందని తెలిపారు.

జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ జె.మురళి, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, జె.వి.రమణ, దావుద్దీన్, రామాంజనేయులు, నాయకులు నాగేశ్వరరావు, సుజిత్‌బాబు, జావేద్, జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను ఆపాలి

కౌన్సిలింగ్ విధానాన్ని తూట్లుపొడుస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అక్రమంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టడం చాలా దారుణమని ఈ అక్రమ బదిలీలను వెంటనే ఆపాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 23న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌన్సిలింగ్ విధానం మేమే తీసుకొచ్చి ఉపాధ్యాయులకు మేలు చేశామని చెప్పుకొనే పాలకులే తమ అనుయాయులను కోరిన ప్రదేశానికి బదిలీచేసి దొడ్డిదారి బదిలీలకు ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు.

ఒకపక్క సిపిఎస్ రద్దు చేయమని ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక పోరాటాలు చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వం అక్రమ బదిలీలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జాబీర్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.డి.దేవదత్తం, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్యమేరి, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, సి.వి.రమణ, దావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### అర్హతలు గల ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు ఇవ్వాలి




అడ్‌హాక్‌రూల్స్ రూపొందించి అర్హతలు గల కేటగిరి-3 ఉపాధ్యాయులకు కేటగిరి-2 పోస్టులకు పదోన్నతులు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జిల్లా కార్యదర్శి ఎస్. జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన "సమకాలీన ఉపాధ్యాయ ఉద్యమం" అంశంపై ఫిబ్రవరి 20న సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాయకులు పోరాడిన, సాధించిన ఫలితాలను కాపాడుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అనేక పోరాటాలు, ఉద్యమాలు, అసెంబ్లీ ముట్టడి, చివరకు పాదయాత్రలు నిర్వహించారు. ప్రభుత్వం సిపిఎస్ రద్దుపై స్పష్టమైన వైఖరి ప్రకటించడం లేదని, కమిటీలతో కాలయాపన చేస్తుందని, సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప మాట్లాడుతూ ఉద్యోగులకు అమలు చేస్తున్న ఇహెచ్‌ఎస్ (ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్)ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఉపాధ్యాయుల నుండి సబ్‌స్క్రిప్షన్ (చందా) వసూలు చేస్తున్నా పూర్తి స్థాయిలో ఇహెచ్‌ఎస్ అమలులో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రసాద్, వివిధ మండలాల నాయకులు రామ్మోహన్, వెంకటేశ్వరరెడ్డి, బాలస్వామి, రాజశేఖర్, మహమ్మద్‌హుసేన్, గోపాల్, రవూఫ్, రామకృష్ణుడు, బాకర్ సాహెబ్, భాస్కర్, పాపన్న, యాసిన్ బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### యుటియఫ్ మండల కార్యవర్గ సమావేశం



**సంజామల :** మండలంలోని ఆర్ లింగందిన్నె గ్రామంలోని ఎం.పి.పి. పాఠశాలనందు ఫిబ్రవరి 19న నాడు యుటియఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పుల్వామా ఉగ్రవాదుల దాడిలో మరణించిన సి.ఆర్.పి.ఎఫ్. సైని

కులకు ఉపాధ్యాయులు నివాళులర్పించిన అనంతరం యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకుర్దిన్ మాట్లాడుతూ పుల్వామా దాడి పిరికి పంద చర్యగా అభివర్ణించారు. ఐక్యోపాధ్యాయ పత్రికా క్యాంపెయిన్ నిర్వహించాలని యుటియఫ్ మాసపత్రిక ఉపాధ్యాయ లోకానికి ఎన్నో వృత్తిపరమైన సమాజ సిషయాలను తెలియజేస్తుందని మండలంలోని ఉపాధ్యాయులందరూ యుటియఫ్ మాసపత్రికకు చందాదారులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షుడు నబి రసూల్, ప్రధానకార్యదర్శి కిరణ్‌కుమార్, ప్రసాద్, వెంకటయ్య, అనిల్, విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ శిక్షణ తరగతులు

**కోవెలకుంట్ల :** యుటియఫ్ తాలూకా ఆఫీసులో ఫిబ్రవరి 24న స్టడీసర్కిల్ నిర్వహించడం జరిగింది. ముందుగా పుల్వామా ఉగ్ర దాడిలో మరణించిన సైనికులకు నివాళ్ళుర్పించడం జరిగింది. దేశ వ్యాప్తంగా విద్యా ప్రమాణాల పరిశీలన, ఉపాధ్యాయుల ఇ-సర్వీస్ రిజిష్టర్ గురించి యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశం మరియు రాష్ట్రంలో విద్యార్థులలో పఠనాశక్తి (చదవడం) తగ్గిపోతున్నదని ఆసర్ నివేదిక 2018 తెలుపుతున్నదని చెప్పారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించడానికి ప్రతిరోజు విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించాలని తెలిపారు. గణితంలో (చతుర్విద ప్రక్రియలో) రాష్ట్ర విద్యార్థుల సగటు దేశ సగటుకంటే ఎక్కువగా వుందని తెలిపారు.


ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు వెంకటయ్య, నబిరసూల్, వెంకటప్రసాద్, ఈశ్వరప్రసాద్, కిరణ్, అనిల్, విజయ్ పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుకై నియమించిన టక్కర్ కమిటీ తన నివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రపునేటాను కలిసి సమర్పించిందని ఈ నివేదికను వెల్లడించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏ.నాగేశ్వరరావు అధ్యక్షతన డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 1-9-2004 నుండి ఉద్యోగ, ఉపాధ్యాయుల 10% కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని తిరిగి వారి ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. రూ.398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు పదవీ విరమణ పొందిన తర్వాత ఆర్థిక లాభం పొందేలా జిఓ 28 విడుదల చేయడం అన్యాయం అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించవలసినప్పుడు మాత్రమే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పడం ఉద్యోగుల ప్రభుత్వ వైఖరి స్పష్టమౌతుందని రాబోయే రోజుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగరాజు, వివిధ మండలాల నాయకులు ప్రసాద్, దావీదు, పెద్దారెడ్డి, కౌలన్న, హనీఫ్, ఎం.రాజు, రాంమోహన్‌రావు, ఎస్.సుధాకర్, వీరభద్రయ్య, రామాంజనేయులు, వేణుగోపాల్, చిన్న యల్లప్ప, భాగ్యరాజు, రవి, కె.నాగరాజు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి-2018నందు జిల్లా ఫస్ట్ అభ్యర్థికి యుటియఫ్ అభినందన



డిఎస్‌సి-2018నందు ఎస్‌జిటి ఉర్దు కేటగిరినందు జిల్లా ఫస్ట్ వచ్చిన షేక్ హజరత్ రజాక్‌ని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి మరియు ఇతర సభ్యులు అభినందనలు తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తినందు అంకితభావంతో పనిచేసి మంచి పేరు సంపాదించాలని అలాగే త్వరలో ఉన్నతస్థాయిని అందుకోవాలని అకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపి మూర్తి, కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, భీమవరం మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీరామకృష్ణ ప్రసాద్, ఇర్ఫాన్, శ్రీమన్నారాయణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/ 31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## పాఠశాలలకు నిధులు మంజూరు చేయండి



జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యార్థులకు సంఖ్యకనుగుణంగా నిధులు మంజూరు చేయాలని ఎస్ఎస్ఏ పిఓకి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**పశ్చిమగోదావరి జిల్లా**

## పిడిఎఫ్ అభ్యర్థి ఐ.వి.కి ఉపాధ్యాయ సంఘాల మద్దతు



**ఏలూరు** : ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ అభ్యర్థి ఇళ్ళ వెంకటేశ్వరరావు(ఐ.వి)కి ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశాన్ని ఫిబ్రవరి 23న ఏలూరు ఎస్‌టియు కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సమావేశంలో యుటియఫ్, ఎస్‌టియు, ఎపిటిఎఫ్, ఎమ్‌టిఏ, బిటిఏ, ఎటిఏ, ఎల్‌ఐసి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, అంగన్‌వాడీ సంఘాలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ మరియు ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అన్ని రంగాలను ప్రయివేటుమయం చేస్తున్నాయని తద్వారా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మధ్యతరగతులు హక్కులు కాలరాయబడుతున్నాయని వీటిని ఎదుర్కొనాలంటే శాసన మండలిలో ఉద్యమాలలో పాల్గొన్న నాయకులు ఉంటే ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా మాట్లాడుతారని దానికి తగిన ఉద్యమ అభ్యర్థి ఇళ్ళ వెంటకేశ్వరరావుకు ఎస్‌టియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పాండు రంగ వరప్రసాద్ మాట్లాడుతూ ఇళ్ళ వెంకటేశ్వరరావు ఇప్పటికే ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల ఐక్యవేదిక జెఏసి కి సెక్రటరీ జనరల్‌గా పనిచేసి అనేక ఉద్యమాల ద్వారా అనేక రాయితీలు తీసుకురావడం జరిగిందన్నారు. ఇటువంటి ఉద్యమ అభ్యర్థి శాసన మండలికి ఎన్నిక అయితే ప్రభుత్వ రంగ పరిరక్షణకు ఉపయోగ పడతారన్నారు. ఏపిటిఎఫ్ పక్షాన ఇళ్ళ వెంకటేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు తెలియజేసారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి ఇళ్ళ వెంకటేశ్వరరావు అని ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయితే సమాజానికి ఉపయోగం అని ఆయనను పట్టభద్రులు అందరూ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. జనరల్ ఎన్నికల లాగా ఎన్నికలలో కూడా ఓటర్లును ప్రలోభపెట్టడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని వాటిని ఓటర్లు తిరస్కరించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిలు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థి ఇళ్ళ వెంకటేశ్వరరావుకు అన్ని సంఘాలు మద్దతు ఆయన విజయానికి ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. రెండు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ మధ్యతరగతి వర్గాలు ఇళ్ళ వెంకటేశ్వరరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలన్నారు. మైనారిటీ టీచర్స్ అసోషియేషన్(ఎం.టి.ఏ) రాష్ట్ర అద్యక్షులు రెహమాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రెండు గ్రాడ్యుయేట్ ఒకటి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ అభ్యర్ధులకు మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాలు నాయకులు ఎల్.ఐ.సి యూనియన్ నాయకులు సుధాకర్, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ నాయకులు, డిఎన్‌విడి ప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ విజయలక్ష్మి, మరియు ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాదరాజు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహరావు, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణ, ఎల్.సాయిశ్రీనివాస్, ఎటిఏ నాయకులు నాగేశ్వరరావు, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, యుటియఫ్ జిల్లా అద్యక్షులు ప్రధాన కార్యదర్శి పి.జయకర్, బి.గోపీమూర్తి, ఎపిటిఎఫ్ మహిళా నాయకురాలు ఝాన్సీలక్ష్మి, ఐ.ఎస్.ఎన్.రాజు, అప్పారావు, రామచంద్రరావు మొదలగువారు పాల్గొన్నారు.

## ఉద్యమ అభ్యర్థి ఐ.వి.ని గెలిపించుకుందాం



**భీమవరం** : ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ అభ్యర్థి ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.)కి ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా డెల్టా ఏరియా మండలాలు యుటియఫ్, ఎస్‌టియు, ఏపిటిఎఫ్ సంఘాలు సంయుక్తంగా భీమవరం యుటియఫ్ కార్యాలయంనందు ఫిబ్రవరి 24న కార్యకర్తల సమావేశం జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వాలు అన్ని రంగాలను ప్రైవేట్ పరం చేస్తున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మధ్య తరగతులు హక్కులు కాలరాయబడుతున్నాయని వీటిని ఎదుర్కొన దానికి శాసనమండలిలో ఉద్యమాలలో పాల్గొన్న నాయకులు ఉండాలని అటువంటి ఉద్యమ అభ్యర్థి ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.)ని గెలిపించాలన్నారు. ఎస్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.) రాష్ట్ర జెఏసి సెక్రటరీ జనరల్‌గాను, ఉపాధ్యాయ ఉద్యమ నాయకునిగా అనేక స్కేల్స్ అందించారు. ఇటువంటి ఉద్యమ అభ్యర్థి శాసనమండలిలో ఉంటే అనేక రాయితీల కొరకు తన గొంతుని విన్పిస్తారని అన్నారు.

ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రకాశం మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలలో పట్టభద్రులు ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీ కలిగిన ఇళ్ళ వెంకటేశ్వరరావును గెలిపించాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వాసుదేవరావు, బి. వర్మ, బ్యాంక్ ఎంప్లాయిస్ నాయకులు రాజశేఖర్, యుటియఫ్ నాయకులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, ఎం.ఐ. విజయకుమార్, ఏపిటిఎఫ్ నాయకులు వై.బాలస్వామి, ఎస్‌టియు నాయకులు సి.జె.ప్రసాద్, సురేష్‌కుమార్, చంద్రశేఖర్, హేమంత్ మరియు మల్లేశ్వరరావు, ప్రసాద్‌రాజు, జి.సుధాకర్, మల్లుల శ్రీనివాస్, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, టి.వెంకటేశ్వరరావు, కె.రవిచంద్ర కుమార్, పి.వి.సత్యనారాయణరాజు మొ॥ వారు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**



కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కృష్ణాజిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 49 మండలాలు, ఒక నగర మరియు 2 పట్టణాలలో ఎన్నికల ప్రచారం పూర్తయినది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులరెడ్డి,ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మమణ్యం,రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్.పి.మనోహర్‌కుమార్,రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.ఎ.ఉమామహేశ్వరరావు, కె.సంజీవరెడ్డి, పి.లీల గార్లు మండలాలల్లో జిల్లాకార్యదర్శులు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు మండల నాయకత్వాలతో కలిసి ప్రచారం నిర్వహించారు. దాదాపు అన్ని మండలాలలో మొదటి విడత ప్రచారాన్ని మండల స్థాయిల్లో పూర్తిచేసాం.

విజయవాడ సిటి పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు మరియు కార్యాలయాల ప్రచారంలో విజయవాడ సిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సైదా, కె.శ్రీనివాసరావు, సిటి యుటిఎఫ్ కార్యదర్శి పి.రామారావు పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణ రావు మచిలీపట్నం రూరల్ మరియు టౌన్, ఉయ్యూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, విజయవాడ పట్టణం విస్సన్నపేట, రెడ్డిగూడెం, చల్లపల్లి, ఘంటసాల, మొవ్వ, కలిదిండి, కైకలూరు, మండవల్లి,గన్నవరం,బాపులపాడు, ఉంగుటూరు మండలాలలలో ఆయా మండలశాఖల కార్యకర్తలు మరియు జిల్లా బాధ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కంచికచర్ల, వీరులపాడు, జి.కొండూరు, మైలవరం వీరితోపాటు సిఐటియు మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డునాగేశ్వరరావు నూజివీడు, ఆగిరిపల్లి, తిరువూరు, గంపలగూడెం, ముసునూరు, గుడివాడ, విజయవాడ సిటి, జగ్గయ్య పేట,వత్సవాయి, పెనుగంచిప్రోలు, పెనమలూరు మండలాలలో ఆయా మండలశాఖల కార్యకర్తలు మరియు జిల్లా బాధ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం గారు విజయ వాడ సిటి మరియు మచిలీపట్నంలలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శ్రీనువాసులరెడ్డి విజయవాడ సిటి మరియు గుడివాడ టౌన్ మరియు నందిగామలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డిగారు ఇబ్రహీంపట్నం ,గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్, వైస్ ప్రెసిడెంట్ బేరి గారు రెండ్రోజులు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. వీరితోపాటు యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి పాల్గొన్నారు.

డోర్-టు-డోర్ క్యాంపెయిన్: ప్రచారంలో భాగంగా డోర్‌టుడోర్ క్యాంపెయిన్‌ను చాలా మండలాలు నిర్వహిస్తున్నాయి. అన్ని మండలాలోనూ ప్రజాసంఘాల బాధ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగుతుంది.

ప్రచారంలో భాగంగా మన అభ్యర్థి పట్ల, పిడిఎఫ్ ఎమ్మెల్సీల పనివిధానం పట్ల వివరంగా చెప్పటం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు మధ్యతరగతి వర్గాలలో సానుకూల వైఖరి ఉంది. పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రజాస్వామ్య విధానాలు, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో వీరి చొరవ, అప్రెంటిస్ రద్దుకోసం 8రోజుల నిరాహార దీక్ష వంటివి ఉపయోగకరంగా ఉన్నాయి.

**గుంటూరు జిల్లా**

### కె.ఎస్.లక్ష్మణరావు గెలుపుకు పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం విస్తృత ప్రచారం

కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం గుంటూరు జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 21వ తేదీన బాపట్ల పట్టణంలో పలు విద్యా సంస్థల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, వ్యవసాయ కళాశాల, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, మున్సిపల్ ఉన్నత పాఠశాల తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి కెఎస్ లక్ష్మణ రావును గెలిపించాలని కోరారు.

22వ తేదీన తెనాలి పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో ప్రచారం

చేశారు. జెఎంజె మహిళా కళాశాల, తాలూకా జూనియర్ కళాశాల, ఎల్.ఐ.సి. కార్యాలయంలాంటి అనేక చోట్ల కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం చేశారు.

24వ తేదీ మంగళగిరిలో పర్యటించారు. ఆ చార్య నాగార్జున విశ్వ విద్యాలయం మంగళగిరిలోని అనేక విద్యా సంస్థలు, కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులను కలిసి కె.ఎస్.లక్ష్మణరావు ఓటు అభ్యర్ధించారు. అనేక ప్రాంతాల్లో వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమస్యల పట్ల లోతైన అవగాహన కలిగి చిత్తశుద్ధితో పోరాటంచేసే కెఎస్ లక్ష్మణరావు గెలుపు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

### అన్ని ఉపాధ్యాయ సంఘాలు కె.యస్.లక్ష్మణరావుకే మద్దతు



**మాచర్ల :** పిడిఎఫ్ ప్రగతిశీల ప్రజాస్వామ్య కూటమి తరపున కృష్ణా–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా పోటీ చేయుచున్న కె.యస్.లక్ష్మణరావుకి ఎస్‌టియు, ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

స్థానిక పెన్షనర్స్ హోంనందు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ జె.గంగాధరబాబు మాట్లాడుతూ అన్ని అంశాలపై పూర్తి అవగాహన, లోతైన విశ్లేషణ కలిగిన లక్ష్మణరావుకు ఎస్‌టియు పూర్తి మద్దతు ఇస్తూ అఖండ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల, నిరుద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల గురించి శాసనమండలిలో మన వాణి వినిపించాలంటే పిడిఎఫ్ సభ్యులు మాత్రమే మాట్లాడతారనీ అందుకే పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌టియు అధ్యక్షులు కె.రత్ననాయక్, ఏపిటిఎఫ్ కార్యదర్శి నాసరయ్య, యుటియఫ్ అధ్యక్షుడు పల్లా రామారావు, జె.వి.వి. జిల్లా కార్యదర్శి జె.వి.కె.ఎస్.ప్రసాద్, అన్వర్‌ఖాన్, ఎస్.కె.గాలిబ్, వి.జె.ఫ్రాంక్లిన్, పట్టాభిరామారావు, చోక్లా నాయక్, నాగేశ్వరనాయక్, ఏ.నాసర్‌రెడ్డి, సిఐటియు నాయకులు మహేష్, లక్ష్మయ్య, టి.గోవిందరెడ్డి, ఎం.మారుతీరావు, కె.కోటేశ్వరరావు మొ॥ వారు పాల్గొన్నారు.

### లక్ష్మణరావు గెలుపుకు కృషి చేయండి

**తెనాలి :** శాసనమండలి ఎన్నికలలో కె.ఎస్.లక్ష్మణరావు గెలుపుకు యుటియఫ్ కార్యకర్తలు శ్రమించాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార నిమిత్తం తెనాలిలో ఆయన ఫిబ్రవరి 21న ప్రాంతీయ కార్యాల యంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి గయా సుద్దాలా అధ్యక్షత వహించారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శాసనమండలిలో పిడిఎఫ్ చేస్తున్న కృషిని అందరికి తెలియజేయాలన్నారు. లక్ష్మణరావుకు మద్ధతు ఇస్తున్న అన్ని సంఘాలను కలుపుకొని ప్రచారం చేయాలని చెప్పారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. లక్ష్మణరావు గెలుపుకోసం కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని, కార్పొరేట్ అభ్యర్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాంబశివరావు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, సూర్యప్రకాశరావు, అహ్మద్‌హుస్సేన్, ప్రసన్నత్‌కుమార్, ఏసుబాబు, సందీప్, విశ్వనాథ్, చాన్‌భాషా, వీరాంజనేయులు, దేవిడ్‌రాజు, రవి, ఇస్మాయిల్ మరియు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

### తెనాలిలో లక్ష్మణరావు గెలుపుకోసం వి.బి.ఎస్. విస్తృత ప్రచారం

లక్ష్మణరావు గెలుపును ఆకాంక్షిస్తూ శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఫిబ్రవరి 22న తెనాలిలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఎన్.సి.ఆర్.ఎం. ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై పిడిఎఫ్ నిరంతరం కృషి చేసిందని తెలిపారు. పిఎఫ్, డ్రాయింగ్ పవర్స్‌వంటి అంశాలపై కృషి చేస్తున్నామని తెలిపారు. పిడిఎఫ్ బలోపేతానికి లక్ష్మణరావుని గెలిపించాలన్నారు. ఇంఛార్జ్ హెచ్‌ఎం జయకుమార్, డి.వి.ఆర్. ప్రసాద్ పాల్గొన్నారు.



అనంతరం **జె.ఎం.జె.కాలేజీ** మహిళా కళాశాలలో అధ్యాపకులకు ఉద్దేశించి ప్రసంగించారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను కాపాడటానికి లక్ష్మణరావు నిరంతరం కృషి చేశారని తెలిపారు.

కాంట్రాక్ట్, పార్ట్‌టైం లెక్చరర్ల ఆందోళనలకు పిడిఎఫ్ మద్దతు ఇస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ అముల్‌మేరి, అధ్యాపకులు పాల్గొన్నారు.




**ఎల్.ఐ.సి. కార్యాలయంలో** ఉద్యోగులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. భారత ఆర్థిక రంగానికి వెన్నుదన్నుగా ఉన్న ఎల్.ఐ.సి.ని ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకోవాలని ఆ దిశలో పోరాటం చేస్తున్న ఎల్.ఐ.సి. ఉద్యోగులకు పిడిఎఫ్ మద్దతుగా వుంటుందని తెలిపారు. ఎల్.ఐ.సి.కి కీలకమైన ఏజెంట్ల సమస్యలపై కూడా వారు చేస్తున్న పోరాటాలను బలపరుస్తామన్నారు. లక్ష్మణ రావు గెలుపు ద్వారా ఆ పోరాటాలకు మరింత పదును పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎల్.ఐ.సి. నాయకులు ఫణీంద్ర, రాజు, ఏజెంట్ల సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టి.జి.కళాశాలలో తాలూకా జూనియర్ కాలేజీలో జరిగిన టి.జె. కాలేజి, హైస్కూల్, అంబేద్కర్ కాలేజీ అధ్యాపక, ఉపాధ్యాయుల నుద్దేశించి ప్రసంగించారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థ నిర్వీర్యం కాకుండా కృషి చేస్తామని తెలిపారు. లక్ష్మణ రావు గెలుపు ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు.

ఈ సమావేశంలో అయాజుద్దీన్, జవహర్‌బాబు, ఎయిడెడ్ అధ్యాపకుల సంఘం నాయకులు వై.ఎస్.సుధీర్‌బాబు పాల్గొన్నారు.

వి.బి.ఎస్.తోపాటు ఈ ప్రచారంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, శాంతారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, సూర్యప్రకాశరావు, అహ్మద్ హుస్సేన్, ఎం.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, పిఇటి సంఘ నాయకులు శ్రీనివాసరావు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

**యుటియఫ్, ఆవాజ్, సిఐటియు ఆధ్వర్యంలో**

## కొవ్వొత్తుల ప్రదర్శన




జమ్మూకాశ్మీర్‌లో సైనికులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ ఫిబ్రవరి 18న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో యుటియఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనను నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు మాట్లాడుతూ సైనికులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్య అన్నారు. ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలన్నారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె. సుధాకర్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.ఎం.జయరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.ఆర్.ఏ.రవికుమార్, జిల్లా కోశాధికారి హేమంత్ కుమార్, జిల్లా నాయకులు తిమ్మన్న, శాంతిప్రియ, మాధవీలత, ఇబ్రహీం, నవీన్‌పాట్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# యుటియఫ్ గుంటూరు జిల్లా తొలి అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ జి.కె. రామారావు మృతి



యుటియఫ్ గుంటూరు జిల్లా తొలి అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ జి.కె.రామారావున మృతి చెందారు. ఈ సందర్భంగా యుటియఫ్ గుంటూరు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. యుటియఫ్ అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు అన్నారు.

యుటియఫ్ పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య, గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు వి.విశ్వనాధం, కె.కేశవరెడ్డి, కె.ఎస్.వి. దుర్గారావు, జి.ప్రభుదాసు, ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి.గౌస్, కె.నాగమల్లేశ్వర రావు ఆయనకు నివాళులర్పించారు.

# నిరసనలు – ధర్నాలు

## పశ్చిమగోదావరి జిల్లా

### ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలి




ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న అన్ఎయిడెడ్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారంకోసం వారు చేస్తున్న నిరవధిక నిరాహారదీక్షలకు యుటియఫ్ సంపూర్ణ మద్ధతు తెలిపింది. దీనిలో భాగంగా ఫిబ్రవరి 2న యుటియఫ్ నాయకత్వం డిఎన్ఆర్ మరియు కెజిఆర్ఎల్ కాలేజీలవద్ద వారు చేస్తున్న ఆందోళన శిబిరాల వద్దకువెళ్ళి మద్ధతు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఎయిడెడ్ కాలేజీల్లో పనిచేస్తున్న అన్ఎయిడెడ్ & కాంట్రాక్ట్ లెక్చరర్స్ టైం స్కేలు ఇవ్వాలని, వారిని రెగ్యులర్ చేయాలని ఎయిడెడ్ కళాశాలల్లో రెగ్యులర్ నియామకాలకు అడ్డంకిగా ఉన్న జిఓ ఎంఎస్ నం.35ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభి రామయ్య, పి.సీతారామరాజు భీమవరం రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు, జి.అబ్రహం, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, భీమవరం టౌన్ ప్రధానకార్యదర్శి కె.వి.మల్లేశ్వరరావు, కాళ్ళ మండల ప్రధానకార్యదర్శి టి.సురేష్, ఎం.రవితేజ పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### అప్రజాస్వామిక పద్ధతుల్లో మున్సిపల్ పదోన్నతుల ప్రక్రియ

మున్సిపల్ పాఠశాలల్లో పదోన్నతులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని మున్సిపల్ పాలనాశాఖ ప్రాంతీయ సంచాలకులు ఆర్.శ్రీనివాసరావుకు ఫ్యాప్టో గుంటూరు జిల్లా పక్షాన వినతిపత్రం అందజేస్తే ఆయన నిబంధనలు పాటించకపోగా పోలీసు బలగాన్ని దించిపర్తి అప్రజాస్వామిక పద్ధతిలో అత్యంత నిరంకుశంగా తాను అనుకున్న పద్ధతిలో ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.నాగమల్లేశ్వరరావు, వి.వి.శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు.

ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్.డి.కార్యాలయ పికెటింగ్‌కు పిలుపునివ్వడం జరిగింది. అయితే ముందుగానే మున్సిపల్ పదోన్నతులు ఫ్యాప్టో కృషి వల్లనే జరుగుతున్నాయని, ఇంతవేగంగా జరగ డానికి కూడా ఫ్యాప్టో చేసిన ప్రయత్నాలే కారణమని, పదోన్నతులు అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని అయితే నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి అని స్పష్టంగా ఆర్‌డికి తెలియజేస్తే అసలు ఇవేవీ పట్టించుకోకుండా పోలీసులను ఉపయోగించి, లోపలికి ఫ్యాప్టో నాయకత్వాన్ని రానివ్వకుండా చాలాసేపు అడ్డుకొని, పండిట్ల ప్రమోషన్లు పూర్తిచేసిన తరువాత లోపలకి పిలిచారు. దీనిని ఖండిస్తున్నట్లు చైర్మన్, సెక్రటరీ జనరల్ ఉన్నారు.

ఈ కార్యక్రంలో ఫ్యాప్టో కో–చైర్మన్లు కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎం.డి.గౌస్, ఎస్‌డి చాంద్‌బాషా, ఎస్.రామచంద్రయ్య, ఎం.హనుమంతరావు, ఎన్.లక్ష్మీకాంత్, సంపత్, రమేష్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### మున్సిపల్ ఆర్‌డియంఏ కార్యాలయం ముట్టడి




రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు మున్సిపల్ ఆర్‌డి కార్యాలయం ముట్టడి ఫిబ్రవరి 13న జరిగింది. ఈ ముట్టడి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ క్యాటగిరి–3లో అర్హత కలిగిన యస్.జి.టి. మరియు భాషా పండితులకు పాఠశాల సహాయకులుగా (తెలుగు) నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు తెల్పారు. అర్హులైన యస్.జి. టీచర్లకు పాఠశాల సహాయ కులుగా పదోన్నతి ఇవ్వకపోవడము అన్యాయమని, ప్రభుత్వం అశాస్త్రీయంగా, అసంబద్ధ జిఓల ఆధారంగా జరిగిన స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజస్) పదోన్నతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మధ్య చిచ్చుపెట్టే, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వానికి బుద్ది చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని యస్‌జిటి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, లేని పక్షంలో దశలవారీగా ఆందోళన చేపడుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెల్పుతున్న తమపై పోలీసులను ఉసిగొల్పి, అరెస్ట్‌లు చేయడం దారుణమని, పోరాటాల ద్వారానే దీన్ని సాధించుకుంటాయన్నారు.

ఈ ముట్టడి కార్యక్రమంలో నాయకులు, నాయుడు, సిద్దన్న, శివన్న, హనుమంతునాయక్ తదితరుల ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం జరిగింది.

## 01.07.2018 నుండి 31.12.2018 వరకు
## రిటైరైన / మరణించిన వారి గ్రూపు ఇన్సూరెన్స్ లెక్కింపు పట్టిక
## (జిఓ ఎంఎస్ నం.19 ఆర్థిక; తేది.13.02.2019)

| UNIT | Andhra Pradesh State Employees Group Insurance Scheme | | | | | |
|---|---|---|---|---|---|---|
| start year | Accumulated Saving Fund of one unit up to June 2018 | | | | | |
| ↓ | ↓ closing month in the year 2018 ↓ | | | | | |
| | **Jul-18** | **Aug-18** | **Sep-18** | **Oct-18** | **Nov-18** | **Dec-18** |
| 1984 | 22289.49 | 22441.18 | 22592.94 | 22752.20 | 22914.40 | 23076.68 |
| 1985 | 20424.07 | 20563.95 | 20703.89 | 20850.71 | 21000.24 | 21149.84 |
| 1986 | 18734.09 | 18863.27 | 18992.51 | 19128.06 | 19266.11 | 19404.22 |
| 1987 | 17203.06 | 17322.53 | 17442.08 | 17567.43 | 17695.07 | 17822.78 |
| 1988 | 15816.01 | 15926.71 | 16037.46 | 16153.57 | 16271.78 | 16390.07 |
| 1989 | 14559.42 | 14662.15 | 14764.95 | 14872.68 | 14982.36 | 15092.10 |
| 1990 | 13421.01 | 13516.53 | 13612.12 | 13712.26 | 13814.20 | 13916.21 |
| 1991 | 12389.67 | 12478.66 | 12567.71 | 12660.98 | 12755.91 | 12850.91 |
| 1992 | 11455.32 | 11538.39 | 11621.53 | 11708.56 | 11797.15 | 11885.80 |
| 1993 | 10608.85 | 10686.56 | 10764.34 | 10845.73 | 10928.56 | 11011.46 |
| 1994 | 9813.42 | 9886.07 | 9958.79 | 10034.85 | 10112.25 | 10189.72 |
| 1995 | 8763.29 | 8829.29 | 8895.36 | 8964.42 | 9034.68 | 9105.01 |
| 1996 | 7830.26 | 7890.35 | 7950.51 | 8013.35 | 8077.27 | 8141.27 |
| 1997 | 7001.27 | 7056.12 | 7111.02 | 7168.34 | 7226.63 | 7284.99 |
| 1998 | 6264.73 | 6314.91 | 6365.15 | 6417.56 | 6470.84 | 6524.20 |
| 1999 | 5610.33 | 5656.36 | 5702.46 | 5750.50 | 5799.34 | 5848.24 |
| 2000 | 5027.83 | 5070.18 | 5112.59 | 5156.75 | 5201.62 | 5246.57 |
| 2001 | 4504.17 | 4543.20 | 4582.29 | 4622.96 | 4664.28 | 4705.67 |
| 2002 | 4027.51 | 4063.52 | 4099.59 | 4137.08 | 4175.16 | 4213.31 |
| 2003 | 3591.59 | 3624.83 | 3658.15 | 3692.73 | 3727.85 | 3763.04 |
| 2004 | 3192.05 | 3222.76 | 3253.55 | 3285.47 | 3317.87 | 3350.34 |
| 2005 | 2823.20 | 2851.58 | 2880.02 | 2909.48 | 2939.38 | 2969.35 |
| 2006 | 2482.43 | 2508.66 | 2534.94 | 2562.13 | 2589.71 | 2617.37 |
| 2007 | 2167.62 | 2191.85 | 2216.15 | 2241.24 | 2266.68 | 2292.19 |
| 2008 | 1876.78 | 1899.17 | 1921.62 | 1944.78 | 1968.24 | 1991.78 |
| 2009 | 1608.10 | 1628.78 | 1649.53 | 1670.89 | 1692.53 | 1714.24 |
| 2010 | 1359.87 | 1378.98 | 1398.16 | 1417.87 | 1437.82 | 1457.84 |
| 2011 | 1130.55 | 1148.21 | 1165.93 | 1184.11 | 1202.50 | 1220.97 |
| 2012 | 919.32 | 935.65 | 952.04 | 968.80 | 985.76 | 1002.79 |
| 2013 | 725.65 | 740.75 | 755.91 | 771.39 | 787.03 | 802.74 |
| 2014 | 547.96 | 561.93 | 575.97 | 590.26 | 604.69 | 619.20 |
| 2015 | 384.92 | 397.86 | 410.86 | 424.07 | 437.40 | 450.79 |
| 2016 | 235.16 | 247.15 | 259.21 | 271.42 | 283.73 | 296.11 |
| 2017 | 96.92 | 108.03 | 119.21 | 130.50 | 141.87 | 153.31 |
| 2018 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 10.50 | 21.07 |

## పిఎఫ్ వడ్డీరేట్లు

| INTEREST RATES | | |
|---|---|---|
| FROM | TO | % |
| 1-Nov-1984 | 31-Oct-1994 | 10 |
| 1-Nov-1994 | 31-Mar-2000 | 12 |
| 1-Apr-2000 | 31-Mar-2001 | 11 |
| 1-Apr-2001 | 31-Mar-2002 | 9.5 |
| 1-Apr-2002 | 31-Mar-2004 | 9 |
| 1-Apr-2004 | 30-Nov-2011 | 8 |
| 1-Dec-2011 | 31-Mar-2012 | 8.6 |
| 1-Apr-2012 | 31-Mar-2013 | 8.8 |
| 1-Apr-2013 | 31-Mar-2016 | 8.7 |
| 1-Apr-2016 | 31-Dec-2016 | 8.1 |
| 1-Jan-2017 | 31-Mar-2017 | 8 |
| 1-Apr-2017 | 30-Jun-2017 | 7.9 |
| 1-Jul-2017 | 31-Dec-2017 | 7.8 |
| 1-Jan-2018 | 30-Sep-2018 | 7.6 |
| 1-Oct-2018 | 31-Dec-2018 | 8 |

## ప్రభుత్వ ఉత్తర్వులు

1. మున్సిపల్ టీచర్ల పదోన్నతులపై వివరణ ఉత్తర్వులు
   **లె.ఆర్.సి.నం.3276/2017-జె3-2 డిఎంఎ; తేది.07.02.2019**
2. దివ్యాంగులకు నియామకాలు, ప్రమోషన్లలో రిజర్వేషన్ 4 శాతం
   **జిఓ ఎం.ఎస్.నం.4 డబ్ల్యుసిడిఏఎస్ డిపార్ట్‌మెంట్; తేది.09.02.2019**
3. మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం పెంపుదల
   **జిఓ ఎం.ఎస్.నం. ... విద్య; తేది.12.02.2019**
4. 01.07.2018 నుండి 31.12.2018 వరకు జిఐఎస్ పట్టికలు
   **జిఓ ఎం.ఎస్.నం.19 ఆర్థిక; తేది.13.02.2019**
5. ఎయిడెడ్ పాఠశాలలో పోస్టుల భర్తీపై సవరణ ఉత్తర్వులు
   **జిఓ ఎం.ఎస్.నం.26 విద్య; తేది.16.02.2019**
6. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి మంజూరు
   **జిఓ ఎం.ఎస్.నం.21 ఆర్థిక; తేది.18.02.2019**
7. చనిపోయిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వారసులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు
   **జిఓ ఎం.ఎస్.నం.25 ఆర్థిక; తేది.18.02.2019**
8. పెన్షనర్లకు మధ్యంతరభృతి ఉత్తర్వులు
   **జిఓ ఎం.ఎస్.నం.30 ఆర్థిక; తేది.21.02.2019**
9. స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు
   **జిఓ నం.28 విద్య; తేది.01.03.2019**
10. మధ్యాహ్న భోజనం వంట ఖర్చు మార్పు
    **జిఓ ఆర్‌టి నం.71 విద్య; తేది.05.03.2019**

## 2015 వేతన స్కేళ్లలో జిఐఎస్ స్లాబ్స్

| S. No | Slabs of Pay under Revised Scales of Pay 2010 as per G.O.Ms No.225 | Corresponding Slabs in the Revised Scales of Pay ,2015 | Classification of Groups | Units of Subscription (Rs 15/- per each unit) |
|---|---|---|---|---|
| 1 | Rs 18030-55660 | 35120-110850 | A | 8 Units Rs 120/- |
| 2 | Rs 11860-42590 | 23100-84970 | B | 4 Units Rs 60/- |
| 3 | Rs 8440-33200 | 16400-66330 | C | 2 Units Rs 30/- |
| 4 | Rs 6700-23650 | 13000-47330 | D | 1 Units Rs 15/- |

# సి.పి.ఎస్. రద్దుకోసం ఫ్యాప్టో ఛలో అసెంబ్లీ





# నెల్లూరు జిల్లా కావలిలో మహిళా విద్యా సదస్సు








కర్నూలు



శ్రీకాకుళం



ఉదయగిరిలో మహిళా చైతన్య సదస్సు

# ఫ్యాప్టో అరెస్టులకు నిరసనలు


అనంతపురంలో



కడపలో



భీమవరంలో అన్‌ఎయిడెడ్ & పార్ట్‌టైమ్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నిరవధిక నిరాహారదీక్షకు యుటియఫ్ మద్దతు


శ్రీ షేక్ అహ్మద్ హుస్సేన్, యుటియఫ్ తెనాలి పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు వారి మనుమరాలి పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ. 2000/-


శ్రీ ఎన్.తాండవకృష్ణ, యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ కుమార్తె వివాహ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ. 5000/-


శ్రీ సిహెచ్.సుబ్బారావు, తాడేపల్లి (మం), గుంటూరు జిల్లా కుమార్తె వివాహ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ. 2000/-

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/03/2019 Dt. of Posting 11,12/03/2019 No.of Pages : 32 Licence No. D/VJ/159/2018-20

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





































To

______________________

______________________

______________________

______________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao